VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QUALITY SERVICE SINCE 1997
EDUCATION IN AUSTRALIA
AAERI QEAC No. E334
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628194, 27674037
victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 325, పేజీలు - 08

శుక్రవారం, ఏప్రిల్ 18, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

# తొలి రోజే బిగ్ డీల్

## - జపాన్ పర్యటనలో సీఎం రేవంత్

- తెలంగాణలో మరో అంతర్జాతీయ సంస్థ పెట్టుబడి
- ఫ్యూచర్ సిటీలో జపాన్ కంపెనీ ఇండస్ట్రియల్ పార్క్
- ఫ్యూచర్ సిటీలో మారుబెనీ 1000 కోట్ల పెట్టుబడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం జపాన్ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. పర్యటనలో భాగంగా తొలి రోజునే భారీ పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. జపాన్‌కు చెందిన ప్రముఖ వ్యాపార సంస్థ మరుబెనీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది.





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజే భారీ పెట్టుబడులను ఆకర్షించింది. జపాన్‌కు చెందిన దిగ్గజ సంస్థ మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది. టోక్యోలో మారుబెనీ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశలవారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు చేసింది. ఇందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సీఎం రేవంత్ సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతోపాటు ఇతర మల్టీనేషనల్ కంపెనీలు

2లో..

# అణ్వస్త్ర క్షిపణిలా మీ అధికారాలు

## - సుప్రీంకోర్టుపై ఉపరాష్ట్రపతి ధన్ ఖడ్ ఫైర్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తమిళనాడు అసెంబ్లీ పంపిన 10 బిల్లుల్ని ఆమోదించకుండా, తిరస్కరించకుండా పెండింగ్ లో పెట్టిన గవర్నర్ బీఎన్ రవిపై సుప్రీంకోర్టు తాజాగా ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతే కాదు రాష్ట్రపతి అభిప్రాయం కోసం పంపిన సదరు బిల్లుల్ని నేరుగా ఆమోదిస్తూ కీలక తీర్పు

2లో..

# అప్పుడు మట్టి, ఇప్పుడు సున్నం

## - మోదీ టూర్ పై షర్మిల సెటైర్లు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రధాని మోదీ మే 2న అమరావతిలో పర్యటించనున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతికి మోదీ చేసిన

2లో..

చార్మితక కట్టడాలకు

# నష్టం జరగొద్దు

- హైదరాబాద్ పాత బస్తీ మెట్రో విస్తరణ
- తెలంగాణ సర్కార్‌కు హైకోర్టు ఆదేశం

2లో..



హెచ్‌సీయూ భూ వివాదంపై రేవంత్ రెడ్డిని

# విచారిస్తారా? లేదా?

## - కేంద్రాన్ని ప్రశ్నించిన కేటీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. హెచ్‌సీయూ భూముల వివాదం చుట్టూ రాష్ట్ర రాజకీయం సాగుతోంది. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. రేవంత్ చేసిన 10 వేల కుంభకోణం మీద తాము చెప్పిందే నిజమైందని చెప్పారు. సుప్రీంకోర్టు సాధికార కమిటీ హెచ్‌సీయూ భూములపై ఆర్థిక పరమైన అవకతవకలు, ఉద్దేశపూర్వకంగా చేసిన అరాచక పర్వంపై స్పెషలైజ్డ్ ఏజెన్సీ ద్వారా స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని నివేదిక ఇచ్చిందని వెల్లడించారు.



### కేటీఆర్ వ్యాఖ్యలు

ముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యగా కేటీఆర్ ఆసక్తికర విశ్లేషణ చేసారు. ఈ వ్యవహారంలో ఈ రూ.10 వేల కోట్ల కుంభకోణం బయటకు

2లో..

# పదవులు పణంగా పెడతారా.?

## - చంద్రబాబు పై నేతలు, కార్యకర్తల ఆగ్రహం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వత్తిడి పెరుగుతుంది. బీజేపీ ముందు మోకరిల్లడం మాని టీడీపీ బలం పెంచుకునే ప్రయత్నం చేయాలని సోషల్ మీడియాలో పెద్దయెత్తున కామెంట్స్ వినపడుతున్నాయి. వైసీపీ నుంచి రాజ్యసభ సభ్యులు వరసగా రాజీనామాలు చేస్తూ ఉన్నారు. గత ప్రభుత్వ హయంలో టీడీపీకి రాజ్యసభలో చోటు లేకుండా పోయింది. పార్టీ ఆవిర్భవించిన తర్వాత రాజ్యసభలో అస్సలు ప్రాతినిధ్యం అనేది లేకపోవడం అప్పట్లోనే జరిగింది. అయితే 2024లో మంచి మెజారిటీతో విజయం సాధించిన తర్వాత ఇక వరసగా ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానాలన్నీ తమ ఖాతాలోనే పడతాయని టీడీపీ నేతలు భావించారు. ఆశలు పెట్టుకున్నారు.

### - ఒకటి బీజేపీకి..

అయితే ఇటీవల వైసీపీ నుంచి ముగ్గురు రాజ్యసభ సభ్యులు పార్టీతో పాటు రాజ్యసభ స్థానాలకు రాజీనామా చేస్తే అందులో రెండింటిని మాత్రమే టీడీపీ తీసుకుంది. మోపిదేవి వెంకటరమణ, బీద రవిచంద్ర యాదవ్, ఆర్. కృష్ణయ్యలు రాజీనామా చేయడంతో ఆ ఖాళీల్లో ఆర్ కృష్ణయ్య తిరిగి బీజేపీలో చేరి రాజ్యసభ కు ఎంపికయ్యారు. టీడీపీకి రెండు స్థానాలు మాత్రమే దక్కాయి. తాజాగా విజయసాయిరెడ్డి కూడా రాజీనామా చేయడంతో ఈ ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్ కూడా విడుదలయింది. ఈ స్థానం తమకే వస్తుందని టీడీపీ నేతలు ఎప్పటి నుంచో ఆశలు పెంచుకున్నారు. కానీ చంద్రబాబు వైఖరిని చూస్తుంటే ఈ పదవి కూడా బీజేపీకి ఇచ్చే అవకాశాలున్నాయనిపిస్తుంది.

### - టీడీపీ బలపడేది ఎట్లా?

ఇలా ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానాలను బీజేపీకి ఇచ్చుకుంటూ పోతే రాజ్యసభ లో టీడీపీ బలపడేది ఎట్లా? అని టీడీపీ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. త్యాగానికి అయినా ఒక అర్థం ఉండాలని, ఎమ్మెల్సీ నుంచి రాజ్యసభ స్థానం వరకూ అన్నీ కమలం పార్టీకి ఇచ్చి కూర్చుంటే పార్టీని ఇన్నేళ్లుగా నమ్ముకున్న తమ గతేంకానంటూ కొందరు నేరుగా ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో ఇంత త్యాగం అవసరమా? అని కూడా కొందరు కార్యకర్తలు చంద్రబాబును నిలదీస్తున్నారు.

2లో..

# కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి

## - పాక్ ఆర్మీ చీఫ్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ మరోసారి కశ్మీర్ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ తమకు జీవనాడి వంటిదని, దాన్ని ఎన్నటికీ విస్మరించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వేదికలపై పలుమార్లు వ్యతిరేకత ఎదురైనప్పటికీ,

2లో..

# 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్

## - 5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్న భట్టి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పుప్పాలగూడలో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులు, రెవెన్యూ, స్పెషల్ పోలీసు సొసైటీలకు కేటాయించిన భూముల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. సుమారు 5 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. పుప్పాలగూడలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ అధికారులు, స్పెషల్ పోలీస్ మ్యూచువల్ కో-ఆపరేటివ్ సొసైటీలకు గతంలో ప్రభుత్వం కేటాయించిన 200 ఎకరాలను సుప్రీంకోర్టు రద్దు చేసినట్లు అధికారులు వివరించారు. వాటి పక్కన టీజీఐఐసీకి చెందిన మరో 250 ఎకరాలు ఉన్నట్లు మంత్రులకు తెలిపారు. ఏఐ టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలని మంత్రుల సబ్ కమిటీ స్పష్టం చేసింది. పుప్పాలగూడలో 450 ఎకరాల్లో నాలెడ్జ్ హబ్ అభివృద్ధి చేస్తూ దశాబ్దాలుగా కొనసాగుతున్న హైదరాబాద్ ప్రగతిని మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు. కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.




# వైఎస్ జగన్‌కు ఈడీ భారీ షాక్

- రూ.793 కోట్ల విలువైన ఆస్తుల జప్తు
- క్విడ్ ప్రో కో కేసులు రీ స్టార్ట్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** జగన్ అక్రమాస్తుల కేసులో చాలా కాలం తర్వాత ఈడీ కీలక ఆదేశాలు జారీ చేసింది. దాల్మియా సిమెంట్స్ కు చెందిన మొత్తంగా రూ. 793 కోట్ల ఆస్తులను జప్తు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కడప జిల్లాలోని సున్నపురాయి గనుల తవ్వకాల్లో అక్రమాలు జరిగాయని గతంలో సీబీఐ చార్జిషీటు దాఖలుచేసింది. దీనిపై 2013 లో సీబీఐ దాఖలు చేసిన చార్జ్ షీట్ ఆధారంగా ఈడీ కేసులు పెట్టింది. ఈ వ్యవహారంలో మొత్తం రూ. 150 కోట్ల మేర జగన్ లబ్ధి పొందారని సీబీఐ తేల్చింది. సీబీఐ చార్జ్ షీట్ ఆధారంగా మనీ లాండరింగ్ జరిగిందని ఈడీ తేల్చి ఇప్పుడు ఆస్తులు జప్తు చేస్తూ నిర్ణయం తీసుకుంది. సీబీఐ చార్జ్ షీట్ ఆధారంగా మనీ లాండరింగ్ జరిగిందని ఈడీ తేల్చి ఇప్పుడు ఆస్తులు జప్తు చేస్తూ నిర్ణయం తీసుకుంది. జగన్ రూ.150 కోట్ల లబ్ధిని షేర్లు, హవాలా రూపంలో నగదు పొందినట్లు ఈడీ గుర్తించింది. రూ.95కోట్లు రఘురాం సిమెంట్స్‌లో షేర్లు పొందారు. ఇది తర్వాత భారతి సిమెంట్స్ గా మారింది. రూ.55కోట్లు హవాలా రూపంలో డబ్బు ఇచ్చినట్లు గుర్తించారు. కడప జిల్లాలోని సుమారు 417 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న సున్నపురాయి గనులను దాల్మియా సిమెంట్స్ సంస్థకు అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వ కాలంలో లీజుగా మంజూరు చేశారు. జగన్‌మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల్లో దాల్మియా సిమెంట్స్ కేసు కీలకమైనది. కడప జిల్లాలో దాల్మియా సిమెంట్స్‌కు 417 హెక్టార్ల భూమి కేటాయించారు. ఇందులో సున్నపు రాయి ఉంటుంది. ఈ భూములు కేటాయించినందుకు

2లో..

# మెట్రో కోసం రూ.11,693 కోట్ల రుణం ఇవ్వండి

## - జైకాను కోరిన సీఎం రేవంత్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మెట్రో రైలు రెండో దశ నిర్మాణం కోసం రూ.11,693 కోట్ల రుణం ఇవ్వాలని జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ (జైకా)ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. సుమారు రూ.24,269 కోట్లతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనుల కోసం ఆర్థిక సాయం కోసం టోక్యోలో జైకా ఉన్నతాధికారులతో సీఎం

2లో..

పీవోకేపై పాకిస్థాన్‌కు

# భారత్ గట్టి కౌంటర్

- విదేశీ భూభాగం పాకిస్థాన్‌కు జీవనాడి ఎలా అవుతుందని ప్రశ్న

2లో..



# తెలంగాణ గ్రూప్ 1 నియామకాలకు బ్రేక్

## - కీలక ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో చేపట్టిన గ్రూప్1 నియామకాలు తాత్కాలికంగా ఆపాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణ పూర్తి అయ్యే వరకు నియామకపత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. ఇంతలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవచ్చని సూచించింది. గ్రూప్ 1

# తొలి రోజే బిగ్ డీల్

హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేయనున్నారు. దీంతో దాదాపు రూ. 5 వేల కోట్లకుపైగా పెట్టుబడులు ఆకర్షించే అవకాశాలున్నాయి. కాగా, మరుబెనీ ఇండస్ట్రియల్ పార్క్ ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి సారిస్తుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు నైపుణ్య ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనీకి స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్క్ ఇదేనని తెలిపారు. ఈ ఒప్పందంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. జీవనోపాధి మెరుగుపడుతుందని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణలో పరిశ్రమలకు అనువైన అవకాశాలున్నాయని మారుబెనీకి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. భారతదేశంతో జపాన్‌కు అనేక ఏళ్లుగా స్నేహ సంబంధాలున్నాయన్నారు సీఎం రేవంత్. అందుకే ఇక్కడి పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారన్నారు. తెలంగాణ, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతను మారుబెని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దైనకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు తాము ఆసక్తిగా ఉన్నామని, అక్కడి అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని సకాకురా పేర్కొన్నారు. మారుబెనీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా 65 దేశాలలో 410కిపైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, గనులు, లోహాలు, ఇంధనం, విద్యుత్, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, మొబిలిటీ, ఏరోస్పేస్ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థకు 50వేలకుపైగా ఉద్యోగులు ఉన్నారు.

# అణ్వస్త్ర క్షిపణిలా మీ అధికారాలు

వెలువరించింది. ఆ తర్వాత రాష్ట్రపతి సైతం తమ వద్దకు వచ్చిన బిల్లుల్ని మూడు నెలల్లో తప్పనిసరిగా ఆమోదించి పంపాల్సిందేనని తేల్చిచెప్పేసింది. దీంతో ఈ తీర్పులు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. ఇదే వ్యవహారంపై ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ ఖడ్ తీవ్రంగా స్పందించారు. దేశంలో న్యాయవ్యవస్థకు రాజ్యాంగం ఆర్టికల్ 142 లో కల్పించిన స్వతంత్ర అధికారాలు ప్రజాస్వామ్య శక్తులపై అణ్వస్త్ర క్షిపణిలా మారాయని వ్యాఖ్యానించారు. రాజ్యసభలో ఆరో బ్యాచ్ ఇంటర్న్ లకు నిర్వహించిన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే తాజాగా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో దొరికిన నోట్ల కట్టలపైనా ధన్ ఖడ్ విమర్శలు గుప్పించారు. మార్చి 14, 15 తేదీల్లో ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగి నోట్ల కట్టలు దొరికాయని, కానీ ఈ విషయం వారం రోజుల వరకూ ఎవరికీ తెలియదని ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ ఖడ్ తెలిపారు. ఈ ఆలస్యం ఎందుకో, దీన్ని ఖండించాలో వద్దో మనమే ప్రశ్నించుకోవాలన్నారు. మనం సాధారణ పరిస్థితుల్లో చట్టం అందరికీ సమానమని మాట్లాడుకుంటామని, కానీ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉంటున్నాయన్నారు. వారం రోజుల తర్వాత ఈ విషయం తెలిసి దేశ ప్రజలు నివ్వెరపోయారన్నారు. ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన ఈ వ్యవహారంలో ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, కానీ ముగ్గురు జడ్జిల సుప్రీంకోర్టు బెంచ్ మాత్రం విచారణ చేపట్టిందని ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ ఖడ్ తెలిపారు. తద్వారా కార్యనిర్వాహక వ్యవస్థ చేయాల్సిన పనిని న్యాయ వ్యవస్థ చేస్తోందన్నారు. సాధారణ వ్యక్తులు ఇలాంటి తప్పులు చేస్తే చట్ట ప్రకారం నేరుగా శిక్షలుంటాయని, కానీ జడ్జీల విషయంలో మాత్రం వారి పై వారి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ విషయం రాజ్యాంగంలో కూడా లేదన్నారు. రాజ్యాంగం రాష్ట్రపతికీ, గవర్నర్లకు మాత్రమే ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ కల్పించిందని, కానీ న్యాయవ్యవస్థ ఇందులో ఎలా వచ్చి చేరిందో అర్థం కావడం లేదని ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ ఖడ్ వ్యాఖ్యానించారు. ఇలాంటి ఘటనలు తమ ఇంట్లో జరిగితే విచారణలు ఎంత వేగంగా జరుగుతాయో అని ప్రతీ ఒక్కరూ ఆలోచిస్తున్నారని తెలిపారు. కానీ ఢిల్లీ హైకోర్టు జడ్డి విషయంలో మాత్రం విచారణ ఎడ్లబండిలా జరుగుతోందన్నారు. అలాగే ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టల వ్యవహారంపై ముగ్గురు సుప్రీంకోర్టు జడ్డిలు విచారణ చేస్తున్నారని, వారికి ఈ అధికారం ఎవరు ఇచ్చారని ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ కర్ ప్రశ్నించారు. చివరకు సుప్రీంకోర్టు జడ్డీల కమిటీ సిఫార్సులు చేస్తుందని, అది కూడా తిరిగి పార్లమెంటే చేయాలన్నారు. ఈ కేసులో విచారణ వేగంగా జరగాల్సిన అవసరం ఉందని, సదరు జడ్డి అభిశంసన ప్రక్రియ కూడా ఇప్పటికే మొదలు కావాల్సి ఉందన్నారు. భారత రాష్ట్రపతి చాలా ఉన్నతమైన పదవి అని, రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి, రక్షించడానికి ప్రమాణం చేస్తారని ఉపరాష్ట్రపతి తెలిపారు. ఇటీవలి సుప్రీంకోర్టు తీర్పులో రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. మనం ఎటువైపు వెళ్తున్నాం? దేశంలో ఏం జరుగుతోంది? మనం చాలా సున్నితంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సమీక్ష దాఖలు చేస్తారా లేదా అనేది ప్రశ్న కాదని, ఇవాళ ప్రజాస్వామ్యం కోసం మనం ఎప్పుడూ బేరసారాలు చేయలేదని తెలిపారు. కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రపతిని ఆదేశించడం, లేకపోతే చట్టంగా మారుతుందని చెప్పడం సరికాదన్నారు. మనకు చట్టాలు చేసే, కార్యనిర్వాహక విధులను నిర్వహించే, సూపర్-పార్లమెంట్‌గా వ్యవహరించే న్యాయమూర్తులు ఉన్నారని చురకలు అంటించారు.

# అప్పుడు మట్టి, ఇప్పుడు సున్నం

సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనని ఆమె అన్నారు. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టారని ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శించారు. చివరకు ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అమరావతిని 'మోదీ శంకుస్థాపనల ప్రాజెక్ట్' కింద మార్చేశారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాజధాని నిర్మాణంపై బీజేపీ చేస్తున్నది ఘరానా మోసమని షర్మిల అన్నారు. ఏపీకి బీజేపీ ద్రోహం చేస్తోందని విమర్శించారు. పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి రూ. 15 వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు.

నిజంగా అమరావతిపై మోదీకి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా? అని ప్రశ్నించారు. రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా? ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా? త్రీడీ గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా? గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? అమరావతి రైతుల ఉద్యమం ఢిల్లీ దాకా పాకితే కనీసం స్పందించలేదు ఎందుకు? ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోదీ సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. 10 ఏళ్లు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే ఇందుకు ప్రధాన ముద్దాయి ఏ1 మోదీ, ఏ2 చంద్రబాబు, ఏ3 జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. "ఏపీ నూతన రాజధాని నిర్మాణం విభజన హామీలలో ఒకటి. కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్. ఆంధ్రుల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి నిధులు ప్రకటన చేయాలి. 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. వైజాగ్ స్టీల్ ప్లాంటును సెయిల్ లో విలీనం చేయడంతో పాటు, కడప స్టీల్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు లాంటి పెండింగ్ విభజన హామీలపై మీ వైఖరి తేల్చాలి. పోలవరం ఎత్తు 45 మీటర్లా? లేక 41 మీటర్లకే పరిమితమా? వీటిపై అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న మోదీ క్లారిటీ ఇవ్వాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి

కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ తన పాత వైఖరినే కొనసాగిస్తున్నట్లు మునీర్ మాటలు సూచిస్తున్నాయి. కశ్మీర్ అంశంపై తమ వైఖరి చాలా స్పష్టంగా ఉందని మునీర్ పునరుద్ఘాటించారు. "కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం" అంటూ కశ్మీర్‌పై తమ విధానంలో మార్పు లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ వ్యాఖ్యల ద్వారా కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ అంత తేలిగ్గా వదిలిపెట్టదని ఆయన మరోసారి సంకేతాలు పంపారు.

ఈ సమావేశంలో విదేశాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను ఉద్దేశించి మునీర్ ప్రసంగించారు. "విదేశాల్లో ఉన్న మీరంతా పాకిస్థాన్ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోవద్దు. హిందువులతో పోలిస్తే మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆశయాలు భిన్నమని మన పూర్వీకులు భావించారు. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం కోసం మన పెద్దలు ఎంతో పోరాడారు. ఈ గాథను తర్వాతి తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం బలంగా ఉంటుంది" అని అన్నారు. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పెట్టుబడులు రాకపోవచ్చని కొందరు భయపడుతున్నారని ప్రస్తావిస్తూ, "ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా?" అని మునీర్ పరోక్షంగా ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు బలోచిస్థాన్ గర్వకారణమని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

### హెచ్‌సీయూ భూ వివాదంపై రేవంత్ రెడ్డిని

# విచారిస్తారా? లేదా?

రావాలంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆర్బీఐ కూడా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా ఉన్నాయన్నారు. అధికార మదంతో విర్రవీగుతూ.. మేమే నియంతలం, రారాజులం అని అనుకుంటున్న వారికి నిన్నటి సుప్రీం కోర్టు తీర్పు ఒక గుణ పాఠమని పేర్కొన్నారు. హెచ్‌సీయూ భూముల కోసం పోరాడి న విద్యార్థులు, సామాజికవేత్తలకు అభినందనలు. సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు. కంచగచ్చిబౌలి భూమి వర్సిటీ ఆధీనంలో ఉన్నదని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సాధికార కమిటీ చెప్పిందన్నారు. ఆ భూములపై సుప్రీంకోర్టు చొరవ తీసుకోవాలని సూచించిందని కేటీఆర్ వివరించారు.

## కేంద్రానికి ఫిర్యాదు చేస్తాం

10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే పూర్తిస్థాయి విచారణ జరగాలని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ నడుస్తున్నదని అన్నారు. కానీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదని వ్యాఖ్యానించారు. సెంట్రల్ వర్సిటీ భూముల్లోకి ప్రభుత్వం బుల్డోజర్లను పంపి విధ్వంసం సృష్టిస్తున్నదని మోదీ చెప్పారన్నారు. హెచ్‌సీయూ భూములపై రేవంత్ రెడ్డి చేసిన కుంభకోణంపై మోడీ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులు, పోలీసుపై సుప్రీంకోర్టుకు వెళ్తామని వెల్లడించారు.

## రేవంత్ కొనసాగాలి

కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఆర్థిక దోపిడీ, పర్యావరణపై దాడి విషయంలో ప్రధాని మోదీ స్పందించాలని డిమాండ్ చేసారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డి ఐదేండ్లు అధికారంలో ఉండాలన్నారు. ఈ ప్రభుత్వాన్ని కూలగొట్టే కర్మ తమకు లేదని చెప్పారు. ప్రభాకర్ రెడ్డి చెప్పింది అక్షర సత్యం అని చెప్పుకొచ్చారు. తమ దగ్గర కూడా ప్రజలు వచ్చి ప్రభుత్వాన్ని కూల్చేయాలని చెప్తున్నారని చెప్పుకొచ్చారు. కానీ, ఈ ఐదేండ్లు రేవంత్ రెడ్డే అధికారంలో ఉండా లని.. అప్పుడే ఇంకో 20 ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యాలంటే భయపడతారన్నారు. ఫార్ములా-ఈ కేసులో మంత్రిగా విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నప్పుడు తాను ఎప్పుడూ అధికారులను బలిపశు వులను చేయలేదని పేర్కొన్నారు.

# తెలంగాణ గ్రూప్ 1 నియామకాలకు బ్రేక్

మెయిన్స్ పరీక్ష పేపర్ల మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియం పేపర్ల వాల్యుయేషన్‌లో కూడా తేడా ఉందని చాలా మందికి ఒకే రకమైన మార్కులు రావడంపై కొందరు అభ్యర్థులు అనుమానం వ్యక్తం చేశారు. వీటన్నింటిపై హైకోర్టులో పిటిషన్‌లు వేశారు. ఈ పిటిషన్లు విచారించిన హైకోర్టు తుది తీర్పు వచ్చే వరకు నియామకాలకు బ్రేక్ వేసింది. అప్పటి వరకు నియామకపత్రాలు ఇవ్వొద్దని సూచించింది. ఇప్పటికే అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతోందని కోర్టు దృష్టికి టీజీపీఎస్సీ అధికారులు తీసుకొచ్చారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఎలాంటి అడ్డంకి లేదని స్పష్టం చేసింది. ఆ ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ నియామకపత్రాలు మాత్రం ఇవ్వొద్దని స్పష్టం చేసింది. ఈసారి గ్రూప్ 1 పరీక్ష పత్రాల మూల్యాంకనంలో తెలుగు మీడియం రాసిన వారికి అన్యాయం జరిగిందని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. తమ అనుమానాలు నివృత్తి చేసే వరకు ఫలితాలు నిలుపుదల చేయాలని కోర్టులో పిటిషన్ వేశారు. రీ వాల్యుయేషన్ చేపట్టాలని అభ్యర్థించారు. మొత్తం 18 రకాల సబ్జెక్టులు పేపర్లను 12 సబ్జెక్ట్ నిపుణులతోనే వాల్యుయేషన్ చేయించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మూడు భాషల్లో జవాబు పత్రాలు ఉంటే కేవలం ఒకే మీడియం నిపుణులతో మూల్యాంకనం చేయించారని అనుమానం వ్యక్తం చేశారు. మూల్యాంకనంలో సరైన మార్గదర్శకాలు పాటించకపోవడంతో తెలుగు మీడియం వాళ్లకు తీవ్ర అన్యాయం జరిగిందని అభ్యర్థు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 2024 ఫిబ్రవరి 19న టీజీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పరీక్షలను 4,03,645 మంది అప్లై చేసుకున్నారు. జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష జరిగింది. 1:50 నిష్పత్తిలో మెయిన్స్ పరీక్షలకు 31,382 మందిని ఎంపిక చేసింది. 2024 అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షలు టీజీపీఎస్సీ నిర్వహించింది. 21,093 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాశారు.

### పీవోకేపై పాకిస్థాన్‌కు

# భారత్ గట్టి కౌంటర్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) చట్టవిరుద్ధంగా ఆక్రమించుకున్న భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్‌తో పాకిస్థాన్‌కు ఉన్న ఏకైక సంబంధమని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. కశ్మీర్ తమకు జీవనాడి అంటూ పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత్ గట్టిగా స్పందించింది. విదేశీ భూభాగం పాకిస్థాన్‌కు జీవనాడి ఎలా అవుతుందని ప్రశ్నించింది. కశ్మీర్ భారత భూభాగమని తేల్చి చెప్పింది. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ, కశ్మీర్ విషయంలో తమ వైఖరి సరైనదేనని అన్నారు. కశ్మీర్ ను ఎప్పటికీ మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై భారత్ పై విధంగా స్పందించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్ము కశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్థాన్ అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నిర్వహిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగమే అవుతుందని, అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తోందని అన్నారు.

# మెట్రో కోసం రూ.11,693 కోట్ల రుణం ఇవ్వండి

రేవంత్ రెడ్డి బృందం చర్చలు జరిపింది. మెట్రో రైలు రెండో దశతో పాటు మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డును అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం ఇవ్వాలని జైకాను సీఎం కోరారు. పెట్టుబడిదారులను ఆకర్షించేలా హైదరాబాద్‌ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటిస్తుందని సీఎం చెప్పారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ నగరాలకు దీటుగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు జైకా ప్రతినిధులతో సీఎం చెప్పారు. జైకాకు, తెలంగాణతో కొన్నేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సీఎంకు ఆయన సూచించారు. సమావేశంలో పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక సీఎస్ జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక ఫిలిం సిటీ ఏర్పాటు

రాష్ట్రంలో అత్యాధునిక ఫిలిం సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి బృందం టోక్యోలోని సోని ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ ప్రతినిధులతో చర్చించారు. తెలంగాణలో ఎండ్ టూ ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యంతో అత్యాధునిక ఫిలింసిటీ ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులతో సీఎం చర్చించారు. హైదరాబాద్‌లో యానిమేషన్, వీఎఫ్ఐ, గేమింగ్ రంగాల్లో అనేక అవకాశాలు, అనుకూలతలు ఉన్నాయని వారికి చెప్పారు. సోని ఉత్పత్తులు, భవిష్యత్తు ప్రణాళికలను రాష్ట్ర బృందానికి ఆ కంపెనీ ప్రతినిధులు వివరించారు.

# పదవులు పణంగా పెడతారా.?

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపితో టీడీపీకి ఎంత అవసరముందో? అంతే అవసరం బీజేపీకి కూడా టీడీపీతో ఉందన్న విషయాన్ని మర్చిపోతే ఎలా అని అంటున్నారు.

## పదవులను పణంగా పెట్టి..

రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుల కోసం పార్టీ పదవులను త్యాగం చేయడం ఎంత వరకూ సబబని కార్యకర్తలు కూడా ప్రశ్నిస్తున్నారు.

గత ఎన్నికల్లో అనేక మంది తమ సీట్లను త్యాగాలు చేసి టిక్కెట్లు దక్కకపోయినా పార్టీ కోసం పనిచేశారని, వారికి వచ్చిన అవకాశాన్ని ఇవ్వకుండా, బీజేపీకి సమర్పించుకోవడం ఏంటని కార్యకర్తలు నిలదీస్తున్నారు. ఇలాగే జరిగితే పదవులపై ఆశలు పెట్టుకున్న టీడీపీ నేతలు డీలా పడతారంటున్నారు. సీనియర్ నేతలు ఎందరో పెద్దల సభకు వెళ్లాలని క్యూ లో ఉన్నప్పటికీ ఖాళీ అవుతున్న స్థానంలో తమకు దక్కేలా చేయకుండా రాష్ట్రాభివృద్ధి అంటూ పదే పదే పాట పాడుతూ పదవులను పణంగా పెట్టడమేంటని నేతలు, కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. మరి చంద్రబాబు దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది.

# వైఎస్ జగన్‌కు ఈడీ భారీ షాక్

జగన్‌కు సంబంధించిన సాక్షి మీడియా గ్రూప్ , ఇతర సంస్థలలో భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టినట్లు సీబీఐ కేసు పెట్టింది. దాల్మియా సిమెంట్స్ నుండి వచ్చిన పెట్టుబడులు అక్రమ ఆదాయంగా ఈడీ నిర్ణయించింది. గతంలో దాల్మియా సిమెంట్స్‌కు చెందిన పునీత్ దాల్మియా తమపై ఉన్న కేసును కొట్టివేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎప్పుడూ విచారణకు హాజరు కాలేదు. 2021లో ఈ పిటిషన్ విచారణ సందర్భంగా వాయిదా కోరినందుకు హైకోర్టు రోజుకు రూ. 50,000 ఖర్చులు చెల్లించాలని పునీత్ దాల్మియాను ఆదేశించింది. ఉద్దేశపూర్వకంగా విచారణను ఆలస్యం చేస్తున్నారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జగన్ అక్రమాస్తుల కేసులన్నీ ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు, సీబీఐ కోర్టుల్లో విచారణలో ఉన్నాయి. సుప్రీంకోర్టు విచారణను వేగవంతం చేయాలని ఆదేశించినప్పటికీ చురుకుగా ముందుకు సాగడం లేదు. అయితే సీబీఐ చార్జిషీటు దాఖలు చేసిన పదమూడేళ్ల తర్వాత ఇప్పుడు ఈడీ ఆస్తులు జప్తు చేయడం చర్చనీయాంశంగా మారింది. అప్పట్లో కేసుల దర్యాప్తులు ఆగిపోయాయి. విదేశాల నుంచి సమాచారం కోసం దర్యాప్తు సంస్థలు ప్రయత్నించాయని చెబుతారు. ఇటీవలి కాలంలో కోర్టుల్లో ట్రయల్ కూడా జరగడం లేదు. అనూహ్యంగా ఈడీ నిర్మయం తీసుకోవడంతో ఇక నుంచి కేసుల విచారణ ఊపందుకుంటుందని భావిస్తున్నారు.

# చారిత్రక కట్టడాలకు నష్టం జరగొద్దు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ పాతబస్తీ మెట్రో నిర్మాణ పనులపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ వేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది. మెట్రో నిర్మాణం ద్వారా చారిత్రక కట్టడాలకు నష్టం కలుగుతోందని పిటిషన్‌లో ఫౌండేషన్ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వకేట్ జనరల్ (ఏఏజీ) వాదనలు వినిపించారు. పురావస్తు శాఖ గుర్తించిన చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని కోర్టుకు వివరించారు. చారిత్రక కట్టడాలను కూల్చటం లేదని స్పష్టం చేశారు. పరిహారం చెల్లించిన తర్వాత మాత్రమే స్థలాలను సేకరించి నిర్మాణాలు చేపడుతున్నామని వెల్లడించారు. ఏఏజీ కౌంటర్ దాఖలుకు సమయం కోరగా ధర్మాసనం ఈ నెల 22లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అంతేగాక, మెట్రో పనుల సమయంలో చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించింది. పురావస్తు శాఖ గుర్తించిన ప్రదేశాల్లో పనులు చేపట్టరాదని స్పష్టం చేసింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 22కు వాయిదా వేసింది. హైదరాబాద్ మెట్రో రెండో దశలో గ్రీన్ లైన్ పొడిగింపును ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకు నిర్మించనున్నారు. ఈ మార్గం పాతబస్తీ, ఫలక్‌నుమా మీదుగా సాగనుంది. ఈ మార్గంలో దారుల్‌షిఫా జంక్షన్, షాలిబండ జంక్షన్, ఫలక్‌నుమా సహా మొత్తం ఆరు మెట్రో స్టేషన్లు నిర్మించబోతున్నారు. ఇటీవల ఈ మార్గంలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఎంజీబీఎస్ వద్ద నాలుగు రోజుల క్రితం కూల్చివేత పనులు ప్రారంభించారు. ఈ మెట్రో లైన్ కోసం భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. 7.5 కిలోమీటర్ల మేర విస్తరించే ఈ మార్గంలో సుమారుగా 1100 ఆస్తులను గుర్తించారు, వీటిలో నివాస మరియు వాణిజ్య ఆస్తులు ఉన్నాయి. ఇప్పటివరకు 800 ఆస్తులకు ప్రాథమిక నోటిఫికేషన్లు జారీ చేశారు. భూ యజమానులతో జరిగిన చర్చల అనంతరం చదరపు గజానికి రూ. 81,000తో పాటు నిర్మాణాల విలువను పరిహారంగా చెల్లించేందుకు అంగీకరించారు. అదనంగా, పునరావాస, పునస్థాపన చట్టం ప్రకారం మరిన్ని ప్రయోజనాలు కూడా అందించనున్నారు.

# మంత్రుల పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన : కలెక్టర్ దివాకర



వెంకటాపూర్(ప్రశ్న న్యూస్ ) మండలం భూభారతి పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన వెంకటాపూర్ మండల కేంద్రం లో నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సు కు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క, అటవీ, , ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నందున నేపథ్యంలో వెంకటాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ దివాకర పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా శుక్రవారం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూ భారతి రెవిన్యూ సదస్సును మండల కేంద్రం లో ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ లో ఏర్పాట్ల ను కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు. మంత్రులు పాల్గొనే భూభారతి సదస్సుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సదస్సుల ఇంచార్జీ ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డిఓ వెంకటేష్, ఎం పి డి ఓ రాజు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు

## స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### వాట్సాప్ గవర్నస్‌కు ప్రాచుర్యం కల్పించాలి: కలెక్టర్ అరుణ్ బాబు



నరసరావుపేట (ప్రశ్న న్యూస్) మున్సిపాలిటీలతోపాటు అన్ని మండలాల్లో కూడా ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 19వ తేదీ మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నాటికి ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం నిర్వహించాల్సిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై సమీక్షించారు. ఈ వారం ఈ-చెక్ అన్న అంశాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని, దానికి అనుగుణంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 13 శాఖలు భాగస్వాములు కావాలని, ఆయా శాఖలపరంగా చేయాల్సిన విధులను, అంశాలను వివరించారు. గ్రామ, వార్డు స్థాయిల్లో జరిగిన కార్యక్రమాలను సైతం యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమాలను బట్టే జిల్లాకు ర్యాంకింగ్ వస్తుందని, దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ వారం ఈ-చెక్ అంశంతోపాటుగా, చారిత్రక ప్రదేశాలు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ఆసుపత్రులు, మార్కెట్లు, పట్టణ కేంద్రాలను పరిశుభ్రం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎన్‌జీఓలు, యువత, సామాన్య ప్రజలను సైతం పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని సూచించారు. పట్టణాల్లో, మండలాల్లో ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలను మహిళా స్వయం సహాయక సంఘాలే నిర్వహిస్తాయని, దీనికోసం సంఘ సభ్యులకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ చెత్త సేకరణలో భాగంగా ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీ సైకిల్, రీ యూజ్)పై దృష్టి పెట్టాలని చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వాట్సాప్ గవర్నస్‌పై దృష్టి పెట్టి, ప్రాచుర్యం కల్పించాలని కోరారు. పిజిఆర్ఎస్ వినతులను సంపూర్ణంగా, అర్జీదారుడు సంతృప్తి పడే విధంగా పరిష్కరించాలని చెప్పారు. అప్పుడే వారి నుంచి ప్రభుత్వానికి సరైన ఫీడ్‌బ్యాక్ వస్తుందని స్పష్టం చేశారు. పింఛన్లను పంపిణీ చేసే సమయంలో ప్రజలు తెలియజేసే సమస్యలను కూడా విని, వాటిని పరిష్కరించేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ కోరారు.

ప్రజాప్రశ్న



## రాష్ట్ర మానవ హక్కుల
# కమిషన్ ఛైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకరణ

**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్ పర్సన్ గా జస్టిస్ షమీమ్ అఖ్తర్, సభ్యులుగా శివాది ప్రవీణ, నాన్ జ్యుడిషియల్ సభ్యుడిగా రిటైర్డ్ ఐఏఎస్ డా. బి కిషోర్ గురువారం నాడు కమిషన్ ప్రాంగణంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## ఆర్ హెచ్ వి ఎస్ జిల్లా అధ్యక్షులుగా
# సుందర కుమార్

- మే 14 నుంచి 26 వరకు బద్రీనాథ్ లో సరస్వతీ పుష్కరాలు
- త్వరలో ఆర్ హెచ్ వి ఎస్ ప్రాంతీయ కార్యాలయం తిరుపతిలో ప్రారంభం



**తిరుపతి :** రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ( ఆర్ హెచ్ వి ఎస్ ) జిల్లా అధ్యక్షులుగా కీర్తిపాటి సుందర్ కుమార్ ను నియమించినట్లు ఆ సంస్థ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు తెలిపారు. గురువారం స్థానిక మన తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అయోధ్య ప్రధాన కేంద్రంగా ఏర్పాటైన రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ముఖ్య సంరక్షకులు మహంతు వైదేహి వల్లభ శరన్ దాస్ మహారాజ్, జాతీయ అధ్యక్షులు రమేష్ చంద్ర ద్వివేది (రాజు భయ్యా), జాతీయ ప్రధాన కార్యదర్శి నవీన్ చంద్ర శుక్ల లచే నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. హిందూ సామ్రాజ్యం లో రామ రాజ్య స్థాపన కోసం, సనాతన హైందవ ధర్మాన్ని, ఆధ్యాత్మిక భావాలను క్షేత్రస్థాయిలో ప్రతి గడపకు చేరాలనే సంకల్పంతో శ్రీవారి పాదాల చెంత తిరుపతి నుంచి శ్రీరామ రథయాత్రను ఈ ఏడాదిలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా రామ రాజ్య స్థాపనే ఎజెండాగా ఏర్పాటైన ఆర్ హెచ్ వి ఎస్ వేగవంతంగా అడుగులు వేస్తోందన్నారు. ఈ నెలలో ఆర్ హెచ్ వి ఎస్ ప్రాంతీయ కార్యాలయాన్ని తిరుపతి నగరంలో ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. తిరుపతి నుంచి శ్రీరామ రథయాత్ర ప్రారంభమై అయోధ్య వరకు కొనసాగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూపీ ముఖ్యమంత్రి వర్యులు యోగి ఆదిత్యనాథ్ లతోపాటు శ్రీలంక, మారిషస్ ప్రధానులు, నేపాల్ కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత ఎంపీ అనిత దేవి సాహూ,తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఉపసభాపతి రఘురామకృష్ణమ రాజు ( ఆర్ ఆర్ ఆర్) ఇతర ప్రముఖులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు సుందర కుమార్ మాట్లాడుతూ హైందవ ధర్మం కోసం, ఆధ్యాత్మిక చింతన కోసం, శ్రీరామ రాజ్య స్థాపన కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ మహా యజ్ఞంలో తమకు భాగస్వామ్యం కలగడం దైవ సంకల్పంగా భావిస్తూ తమ వంతు శక్తివంచన లేకుండా ఆర్ హెచ్ వి ఎస్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ హెచ్ వి ఎస్ ఆధ్వర్యంలో సీతా సమేత శ్రీరామ సేవకులను అతి త్వరలో నియమించనున్నట్లు గిరి రాజు తెలిపారు. తిరుపతి నుంచి ప్రారంభమయ్యే శ్రీరామ రథయాత్ర విజయవంతా నికి ఇప్పటినుంచి ప్రణాళికాబద్దం గా వ్యవహరించి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తమకు ఈ బాధ్యత అప్పగించినందుకు జాతీయ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ చంద్ర ద్వివేది (రాజు భయ్యా), నవీన్ చంద్ర శుక్ల, దక్షిణ భారతదేశ బాధ్యులు కృష్ణ కిషోర్, రాష్ట్ర అధ్యక్షులు గొర్రె శ్రీనివాసులు,ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుకుమార్ రాజు, టీటీడీ కాంట్రాక్టర్ గిరిరాజు లకు అభినందనలు తెలియజేశారు.

## ఈ డి కార్యాలయం వద్ద
# టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా

**హైదరాబాద్** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ గార్ల ను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ నేతలు ధర్నాకు దిగారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. . ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్ రావ్, ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బలమూరి వెంకట్, ఎమ్మెల్యేలు శంకరయ్య, రాజ్ ఠాగూర్ కార్పొరేషన్ చైర్మన్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపింది. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ పెపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరు కి 90 కోట్లు రుణం ఇస్తే మనిలాండరింగ్ జరిగినట్లు. ఎలా అవుతుంది. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు పెట్టారు. మనిలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యే . మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్ ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు.

గాంధీ కుటుంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరు. మోడీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్. కుల గణన తో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాశారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీ పై అక్రమ కేసులు పెట్టారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ – అమిత్ షాకి అలవాటుగా మారింది. గుజరాత్ లో ఏఐసిసి సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైంది. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమనమైనవని అన్నారు.

## జవహర్ నగర్‌లో మాజీ మంత్రి
# మల్లారెడ్డి సుడిగాలి పర్యటన



**మేడ్చల్** ఈనెల 27న వరంగల్ లో జరగబోయే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు కార్యకర్తలు కదిలి రావాలని మాజీ మంత్రి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నాడు మల్లారెడ్డి బైక్ పై తిరుగుతూ పార్టీ వర్గాల్లో ఉషారు నింపారు. మాజీ మేయర్ మేకల కావ్య తో కలిసి ఇల్లిల్లూ తిరుగుతూ ప్రజలకు బొట్టు పెట్టి కరపత్రాలని పంచుతూ బహిరంగ సభకు ఆహ్వానించారు. అనంతరం మాజీ మేయర్ మేకల కావ్య ఇంటిలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోని వైఫల్యాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాషవోని కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ లు, ఆలూరి సంగీత, మేక లలిత యాదవ్, మునిగాల సతీష్ , జిట్టా శ్రీవాణి జిల్లా నాయకులు ఆలూరి రాజశేఖర్ తో పాటు నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, పెద్దయెత్తున ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..
# ఏడుగురికి గాయాలు





**ఏలూరు** జంగారెడ్డిగూడెం మండలం తాడువాయు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. పరిసర ప్రాంతాల నుండి భక్తులు భద్రాచలం వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఏడుగురికి గాయాలు అయ్యాయి. గాయపడినవారిని చికిత్స నిమిత్త జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. బాధితులంతా తాడేపల్లిగూడెం శశి కాలేజీలో చదువున్న విద్యార్థులు. పరీక్షలలో పాసైన సందర్భంగా భద్రాచలం వెళుతున్నట్లు యువకులు తెలిపారు.యువకులంతా కారు లో వేగంగా వేళుతూ ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టారు. ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## పోలవరం ప్రాజెక్టులో రెండో రోజు
# కొనసాగిన మట్టి నాణ్యత పరీక్షలు

- పాల్గొన్న కేంద్ర బృందం సభ్యులు, జలవనరుల శాఖ అధికారులు



**పోలవరం :** పోలవరం ప్రాజెక్టు పరిధిలో మట్టి నాణ్యత పరీక్షలు రెండో రోజు గురువారం కూడా కేంద్ర నిపుణుల బృందం చేసింది. సెంట్రల్ మెటీరియల్ అండ్ సాయిల్ రీసెర్చ్ సెంటర్ నిపుణులు బి. సిద్దార్థ హెడావో, విపుల్ కుమార్ గుప్తా, జలవనరుల శాఖ అధికారి నిర్మల తదితరులు రెండోరోజు దండంగి, పోలవరం జల విద్యుత్ కేంద్రం పరిసరాలతో పాటు పలు ప్రాంతాల్లో మట్టి నమూనాలు సేకరించారు. ఈ మట్టిని స్థానికంగా లేబరేటరీలో పరీక్షించడం తో పాటు, మరింత సూక్ష్మంగా తమ కేంద్ర కార్యాలయం లో పరీక్షించేందుకు సేకరించారు. స్థానికంగా, సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ సెంటర్ లో నిర్వహించే పరీక్షల్లో వచ్చిన ఫలితాల ఆధారంగా పోలవరం ప్రాజెక్టులో అవసరమైన ప్రాంతాల్లో అవసరమైన మేర ఈ మట్టిని వినియోగిస్తామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. మట్టి నాణ్యతా పరీక్షల్లో జలవనరుల శాఖ డీఈ వి.నిర్మల, ఈఈ డి శ్రీనివాసులు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## షామీర్ పేట పోలీస్ స్టేషన్‌లో
# అగోరిపై జోగిని సంధ్య ఫిర్యాదు

**మేడ్చల్** అగోరి పేరు చెప్పుకొని ప్రజలను మోసం చేస్తున్న అగోరి అలియాస్ శ్రీనివాస్ అలియాస్ శివ విష్ణు బ్రహ్మ అల్లూరిపై చర్యలు తీసుకోవాలని జోగిని సంధ్య గురువారం శామీర్పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జోగిని సంధ్య మాట్లాడుతూ సనాతన ధర్మం పేరు చెప్పుకొని ప్రజల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాడని, హిజ్రాలకు చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. అతడు అగోరి కాదని, అసలు హిజ్రానే కాదన్నారు. ఇప్పటికే ఒక అమ్మాయిని పెళ్లి చేసుకొని వదిలిపెట్టాడని, తాజాగా వర్షిని అని అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని అన్నారు.

దీంతో అతడి బండారం బయటపడిందని, ప్రభుత్వము, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మం కాపాడాలంటే ఇలాంటి వాళ్లను సమాజం నుంచి తరిమి కొట్టాలని, బయట ఎక్కడా తిరగనివ్వద్దని ప్రజలకు సంధ్య విజ్ఞప్తి చేశారు. తప్పు చేసిన అతడిని శిక్షించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. నేను మొదటి నుంచి అగోరి అలియాస్ శ్రీనివాస్ పై పోరాటం చేస్తున్నానని, కత్తులతో దాడి చేసినా ఎలాంటి చర్య తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రభుత్వాన్ని మనం తెచ్చుకున్నామన్నారు. షామీర్పేట పోలీసులు ఫిర్యాదు తీసుకొని, కేసు నమోదు చేశారని తెలిపారు. త్వరలో విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సంధ్య తెలిపారు.

# పల్లకిలో.. భద్రేశ్వరుడు..!

- శోభాయమానంగా ఊరేగింపు - విరజిమ్మిన దివ్వెల వెలుగులు

**వికారాబాద్** తాండూరు పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ భావిగి భద్రేశ్వరుని బ్రహ్మోత్సవాలు మనోరంజకంగా జరుగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న స్వామివారి పల్లకిసేవ కార్యక్రమాలు కన్నుల పండుగలా కొనసాగుతున్నాయి.9 రోజుల పాటు జరిగే ఉత్సవలలో

భాగంగా బుదవారం రాత్రి స్వామీ వారిని ప్రత్యేక అలంకరణతో ముస్తాబైన స్వామి వారిని పల్లకిలో ఉంచగా ఆలయం నుంచి ఊరేగింపును ప్రారంభించారు. ఊరేగింపులో వెలగించిన టపాసుల వెలుగులు విరజిమ్మాయి. ఆతరువాత పురవీదుల్లో భద్రేశ్వరుని పల్లకిసేవ వెలుగులతో పల్లకిసేవ కొత్త శోభను తీసుకవచ్చాయి. పల్లకిసేవ ముందు భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆలయం నుంచి ప్రారంభమైన పల్లకిసేవ రాచన్న దేవాలయం వరకు కొనసాగి అక్కడి నుంచి తిరిగి ఆలయానికి చేరుకుంది. పల్లకిసేవ ఊరేగింపులో ఆలయ రెనవేషన్ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, ఈఓ శేఖర్ గౌడ్, వీరశైవ సమాజం సభ్యులు, యువదళ్ నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మరోవైపు జాతర ఉత్సవాల్లో పురస్కరించుకొని ఈనెల 19 వ తేదీన భారీ రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు.

# పరిశ్రమలో అగ్ని ప్రమాదం

**పటాన్ చెరు** పటాన్ చెరు పాశ మైలారం పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలో అగ్ని ప్రమాదం సంభవించింది పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలోని పాశ మైలారం వెంకర్ కెమికల్ కంపెనీ లో అగ్ని ప్రమాదం సంభవించింది. రియాక్టర్ నుండి మరొక రియాక్టర్ లోకి కెమికల్ పంపించే క్రమంలో మంటలు ఎగసిపడ్డాయి. దీంతో అప్రమత్తమైన పరిశ్రమ కార్మికులు, సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. మూడు ఫైర్ ఇంజన్ల సహకారంతో అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పారు. పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో కార్మికులు ప్రమాద స్థలంలో లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది అగ్ని ప్రమాదంలో రియాక్టర్లు పేలడంతో పరిశ్రమ యాజమాన్యానికి కొంత ఆస్తి నష్టం వాటిల్లిందని అగ్నిమాపక అధికారులు తెలిపారు

# డాక్యుమెంట్ రైటర్ల నిరసన

రంగా రెడ్డి స్లాట్ బుకింగ్ ఆన్లైన్ చేయకుండా పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్ బుకింగ్ పద్ధతి కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రాజేంద్రనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు డాక్యుమెంట్ రైటర్లు ధరలు నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆన్లైన్ స్లాట్ బుకింగ్ నూతన విధానం వల్ల డాక్యుమెంట్ రైటర్ లు ఉపాధిని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పద్ధతిలో రిజిస్ట్రేషన్ బుకింగ్ కొనసాగించాలని కోరారు...

# ఆన్ కాల్ డ్రైవర్ల జీతాలు పెంచాలి.. పబ్బతి

- ఆర్టీసీ మహిళా ఉద్యోగులకు సెలవులు ఇవ్వాలి.. వై.డి.ఆర్ స్వామి
- కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలి.. - నైట్ అవుట్ అలవెన్స్ రూ.400 ఇవ్వాలి
- ఆర్టీసీ డిపో ముందు ఎన్ఎంయు కార్మికుల నిరసన



**నందికొట్కూరు** రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోల్లో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల అక్రమ సస్పెన్షన్లు , అక్రమ రిమూవల్స్ ను వెంటనే ఆపాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ పబ్బతి సుధాకర్, ఆర్టీసీ డిపో సెక్రెటరీ వై డి ఆర్ స్వామి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక నందికొట్కూరు ఆర్టీసీ డిపో ముందు ఆర్టీసీ కార్మికులు, వైస్ ప్రెసిడెంట్ పబ్బతి సుధాకర్ ఆధ్వర్యం లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1/2019 యధావిధిగా అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్స్ రూ.150 నుంచి కిలోమీటర్లు బట్టి 300 నుండి 400 వరకు పాత పద్ధతిలో ఇవ్వాలన్నారు. గ్యారేజీ కార్మికులకు పనిష్మెంట్లు తగ్గించాలన్నారు. డిపోలో సస్పెన్షన్ లు ఎత్తివేయాలి అన్నారు . నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్ లు వెంటనే కార్మికుల కు ఇవ్వాలన్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ గవర్నమెంట్ వారు ఇచ్చిన సిక్కులకు జీతాలు ఇవ్వాల న్నారు.మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు అనారోగ్య సేవలకు పూర్తి జీతం చెల్లించాల న్నారు. ఆన్ కాల్ డ్రైవర్ల జీతాలు వెంటనే పెంచాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్రభు దాస్, రత్నం ,జనార్ధన్ , కుమార్ , విజయుడు, గ్యారేజీ సెక్రెటరీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ తరగతి గదులు
# ప్రారంభించిన కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్** కాశ్మీర్ గడ్డ లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్మార్ట్ డిజిటల్ తరగతి గదులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ పాఠాల ద్వారా విద్యాబోధనతో విద్యార్థులకు త్వరగా అవగాహన వస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు మెళకువలతో పాఠాలను బోధించాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, జిమ్నాస్టిక్స్, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చదువు, ఆటల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హసీనా ఫాతిమా పాల్గొన్నారు.

## మంథని తహసిల్దార్‌గా
# కుమారస్వామి బాధ్యతల స్వీకరణ



**మంథని** మంథని తహసిల్దార్ గా బదిలీపై వచ్చిన జీ. కుమారస్వామి గురువారం మంథని తహసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. రామగుండం తహసిల్దార్ గా పనిచేస్తున్న కుమారస్వామి ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథనికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో తహసిల్దార్ గా విధులు నిర్వహించిన రాజయ్య ను పెద్దపల్లికి బదిలీ చేయగా, పెద్దపల్లి తహసిల్దార్ రాజ్ కుమార్ ను మంథనికి కలెక్టర్ బదిలీ చేశారు. రాజ్ కుమార్ విధుల్లో చేరకపోవడంతో గత కొన్ని రోజులుగా మంథని నాయబ్ తహసిల్దార్ సిరిపురం గిరి ఇంచార్జ్ తహసిల్దారుగా బాధ్యతలు నిర్వహించారు. మంథని తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన కుమారస్వామిని డిప్యూటీ తహసిల్దార్ సిరిపురం గిరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు అనిల్ రెడ్డి, సదయ్య ఇతర కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇద్దరు చిన్నారులను నరికి చంపిన తల్లి

**- అపార్ట్మెంటు 6వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య**

**- ఘటన స్థలంలో కొబ్బరిబోండాలు నరికే కత్తి లభ్యం - రక్తపు మడుగులో చిన్నారులు**







కుత్బుల్లాపూర్ (ప్రశ్నన్యూస్) జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ లేఔట్ లో గల సహస్ర మహేష్ హైట్స్ అనే అపార్ట్మెంటులో అమానుషమైన ఘటన జరిగింది. గురువారం, తేజ (30) అనే మహిళ వాళ్ళ ఇద్దరు కుమారులైన హర్షిత్ రెడ్డి (11) ఆశిష్ రెడ్డి (8)లను కొబ్బరిబోండం నరికే కత్తితో నరికగా హర్షిత్ అక్కడికక్కడే చనిపోయాడు, రెండవ అబ్బాయి హాస్పిటల్లో చికిత్సపొందుతూ మరణించాడు. ఇద్దరు కుమారులను నరికినన్తరం తల్లి తేజ సైతం అపార్ట్మెంట్ యొక్క 6వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్యకు పాలుపడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీని వెనుక కుటుంబ కలహాలు ఉన్నాయా లేదా మానసిక స్థితి బాగోలేకపోవడమా అనే విషయాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

**- దళారులను నమ్మి మోసపోవద్దు**



**కమాన్ పూర్** రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం విక్రయించి పూర్తి మద్దతు ధర పొందాలని కమాన్ పూర్ వ్యవసాయ సహకార చైర్మన్ ఇనగంటి భాస్కరరావు సూచించారు. ఈ మేరకు వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో సిద్ధి పల్లె , పెంచల పేట రొంపి కుంట నాగారం, గొల్లపల్లి గుండారం సుందిళ్ల చందనాపూర్ ఆయా గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ సహకార పరమ సంఘం ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ తూకాల్లో మోసం జరుగకుండా డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేశాం. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యం విక్రయించాలన్నారు. ప్రభుత్వం వరి పంటకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకుంటోంది. ధాన్యం డబ్బును బ్యాంకు ఖాతాలో వేయడంతో పాటు తూకాల్లో ఎలాంటి మోసాలు జరుగకుం డా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనిని అన్నదాతలు అర్థం చేసుకుని ఐకేపీ, వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి. ప్రతీ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను(తరలించేందుకు అయ్యే ఖర్చును తగ్గిచ్చేందుకు కృషి చేస్తోంది అన్నారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. డిజిటల్ తూకం మిషన్, మద్దతు ధరతో పాటు సకాలంలో రైతులకు డబ్బులు అందిస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ధాన్యం కొనుగోలు అమ్మకునేందుకు దళారులను ఆశ్రయించడంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. దీనిని గమనించిన అధికారు లు, ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. . రైతుల వద్ద నుంచి పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ నంబర్లను సేకరించి తేమ 17 శాతం వరకు ఉ ంటేనే మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నారు. రైతుల అకౌంట్లలో నాలుగైదు రోజుల్లో నగదు చేరేలా చర్యలు చేపడుతున్నామని భాస్కర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ వైనాల రాజు, సిద్ధి పల్లె తాజా మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ జాబు సతీష్, నాయకులు గడ్డం శ్రీనివాస్, సూచన రవి, సిబ్బంది రవి, రాజు, సాబీర్, తో పాటు రైతులు పాల్గొన్నారు.

## సన్నవడ్లకు బోనస్‌తో రైతుల్లో సంబురం

**- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.**



**కమాన్‌పూర్** సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ ఇవ్వడం జరుగుతోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రామగిరి మండలంలో పలు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఐటి, పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలు మేరకు రామగిరి మండలం బుధవారం పేట (రామయ్యపల్లి) లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం చేశారు. బుధవారం పేట (రామయ్య పల్లి)లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఫ్యాక్స్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు వైస్ చైర్మన్ ఎలువక కొమరయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రొడ్డ బాపన్న కలిసి తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్కకొమురయ్య గౌడ్ ప్రారంభించారు.!!!×

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతును రాజుగా చూసేందుకు తమ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ లాంటి తదితర పథకాలను అమలు చేసి రైతుల్లో భరోసా నింపుతుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాళ్కు 4కిలోల కోత విధించిందని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యంలో గింజ కటింగ్ లేకుండా ధాన్యం డబ్బులు చెల్లింపు చేయడం జరిగిందని అన్నారు. రైతులకు ధాన్యం అమ్ముకోవడంలో ఇబ్బంది కలగకుండా ఎక్కడ అవసరమైతే అక్కడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుద్ధార్థి బుచ్చయ్య, దేవునూరి రజిత శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మొగిలి నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బావు రాయమల్లు, కత్తెరసాల, దేవునూరి రాజేష్ శంకేసి మల్లయ్య, రాజయ్య, బావు సది, కాటిపల్లి శంకర్, ఎదునూరి గట్టయ్య, లింగన్నపేట శంకరయ్య, కన్నూరి శ్రావణ్,వివేక్,గట్టయ్య, సంతోష్, కొత్త శీను, కర్ణాకర్ శ్రీను,రాయమల్లు గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు, హమాలీలు,తదితరులు పాల్గొన్నారు.

## వీడని తల్లి కూతుర్ల మృతి

మిర్యాలగూడ మిర్యాలగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో గత శనివారం తల్లి, కూతుళ్ళ మృతిపై మిస్టరీ వీడలేదు. పోలీసులకు సవాల్ గా తల్లి కూతురు మిస్టరీ డెత్ కేసు మారింది. మృతురాలి భర్త సీతారాం రెడ్డి.. ఊర్లో లేకపోవడం, గడియ పెట్టుకొని బెడ్ రూమ్ లో తల్లి రాజేశ్వరి ఆత్మహత్యకు పాల్పడింది. రాజేశ్వరి ఎడమ చేయి మనికట్టు, పాదాల వద్ద కత్తి గాయాలు వున్నాయి. చిన్న కూతురు వేద సాయిశ్రీ గొంతుపై పదునైన కత్తిగాటు వుంది. తండ్రి వచ్చి డోర్ కొట్టినప్పుడు పెద్దకూతురు వేదశ్రీ మెలుకువగానే ఉంది. తల్లి, కూతురు మిస్టరీ డెత్ పై అనేక అనుమానాలు వున్నాయి. ఇంట్లో ఘర్షణ జరిగినట్లుగా, కుర్చీలు, ఇంట్లోని సామాన్లు చెల్లాచెదురుగా పడివున్నాయి. ఇంట్లో ప్రెగ్నెన్సీ టెస్ట్ స్ట్రిప్స్ దొరికాయి. మామయ్య మరో పెళ్లి చేసుకుని సంతోషంగా ఉండు.." అని పోలీసులకు లభించిన సూసైడ్ లెటర్ లో వుంది. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో పోలీసుల విచారణ జరుగుతోంది. వేదశ్రీ నోరు విప్పితేనే రాజేశ్వరి, వేద సాయిశ్రీ మృతి కారణాలు తెలిసే అవకాశం వుంది. శుక్రవారం రాత్రి నిద్ర పోయి, శనివారం మధ్యాహ్నం మెలుకువ వచ్చిందని పెద్ద కూతురు వేదశ్రీ అంటోంది. వారిపై మత్తు పదార్థాల ప్రయోగం జరిగిందా..? అనే కోణంలోనూ పోలీసులు విచారణ చేస్తున్నారు..



## నేరాల్లో అధిక శాతం యువకులే వుంటున్నారు

**విశాఖపట్నం** ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని,ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో మహిళ రక్షణకు కలసికట్టుగా కార్యక్రమం నిర్వహిస్తామని,మహిళ రక్షణకు కలిసికట్టుగా కార్యక్రమానికి విశాఖలో శ్రీకారం చుట్టామని,స్వీయ నియంత్రణ అందరూ అలవాటు చేసుకోవాలని,మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రులు కోసం ఒక్క క్షణం ఆలోచన చేయాలని,ఫోక్సో కేసులలో 20 శాతం నిందితులు 18 సంవత్సరాలు లోపే వారే ఉంటున్నారని,80 శాతం మంది నిందితులు 23 సంవత్సరాలు లోపు వారే ఉంటున్నారని అన్నారు. గంజాయి యువత భవిష్యత్ ను నాశనం చేస్తుందని చెప్పారు.

## షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో భూభారతి 2025 చట్టంపై భారీ అవగాహన సదస్సు

**షాద్ నగర్** షాద్ నగర్ ఆర్డీఓ ఎన్ఆర్ సరిత ఆధ్వర్యంలో భూభారతి 2025 చట్టంపై అవగాహన సదస్సు నిర్వహణ. భూ భారతితో భూముల హక్కులు భద్రం. భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్పష్టికరణ. సదస్సుకు హాజరైన ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, రైతులు, నాయకులు, మీడియా ప్రతినిధులు. వాయిస్ ఓవర్.. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి-2025 చట్టంతో రైతుల భూముల హక్కులు భద్రంగా ఉంటాయని, రైతుల మేలు కోసం భూ సమస్యల సత్వర పరిష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వివరించారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో స్థానిక ఆర్డిఓ ఎన్ఆర్ సరిత ఆధ్వర్యంలో జరిగిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సుకు కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గం లోని ఆయా మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, సబ్ రిజిస్టర్ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు నాయకులు మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అవగాహన సదస్సును ఉద్దేశించి కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టంపై రెవెన్యూ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టంలోని ముఖ్యంశాలను కలెక్టర్ వివరించారు. ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. న్యాయ సేవ సంస్థలు, ఇతర సంస్థలు, వ్యవస్థల ద్వారా పేదలకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి, మహిళలకు ఉచిత న్యాయసహాయం, సలహాలు ఈ చట్టం ద్వారా అందించాలన్నారు. ముఖ్యంగా తహసీల్దార్లు చట్టంలోని ప్రతీ అంశంపై అవగాహన సాధించాలన్నారు. మ్యూటెషన్లు, జారీ చేసిన పాస్‌పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో లేదా కలెక్టర్‌కు అప్పీలు చేసుకునేలా రెండు అంచెల అప్పీలు వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. వారసత్వంగా సంక్రమించే భూముల మ్యుటేషన్ల విషయంలో నోటీసులు జారీ చేయాల్సిన ప్రక్రియపై సూచనలు చేశారు.

## గంభీరావుపేటలో బీఆర్ఎస్, కాంగ్రెస్ తోపులాట

**రాజన్న సిరిసిల్ల** గంభీరావుపేట లో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కాంగ్రెస్ బిఆర్ఎస్ కార్యకర్తల తోపులాట జరిగింది. ఘర్షణ వాతావరణం ఏర్పడడంతో పోలీసులు ఇరువర్గాలను సముదాయించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం సందర్భంగా ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే కేటిఆర్ ఫోటో పెట్టలేదని బిఆర్ఎస్ శ్రేణులు అధికారులను నిలదీసారు. ప్రతిగా కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ నాయకుడిని నెట్టేయడంతో వాగ్వివాదం జరిగింది. ఘర్షణ వాతావరణంతో తోపులాట జరిగింది. పోలీసుల జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది.

### బీర్కూరు, నస్రుల్లాబాద్ మండలాల్లో

## కల్తీ కల్లు కలకలం

**- కల్లు దుకాణాలు తెరవండి సారూ**

**కామారెడ్డి** జిల్లాలోని బీర్కూరు, నస్రుల్లాబాద్ మండలాల్లో కల్తీ కల్లు కలకలం కొనసాగుతోంది. కల్లులేక ఇబ్బందులు పడుతున్నామంటూ పలు గ్రామాల్లో ఆందోళనలు జరుగుతన్నాయి. బాధితులు ఇటీవల కల్తీకల్లు బారిన పడి హాస్పిటల్ పాలైయారు. దాంతో కల్తీ కల్లును ఎక్సైజ్ అధికారులు కట్టడి చేసారు. కల్లు అందుబాటులో లేకపోవడంతో సైడ్ ఎఫెక్ట్స్ వచ్చాయి. కల్లు తాగకపోవడంతో మల్లాపూర్ గ్రామస్తులు వింత, వింతగా ప్రవర్తిస్తున్నారు. విచిత్ర చేష్టలు చేస్తుండంతో కుటుంబ సభ్యులు.ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కల్లు దుకాణాలను పునరుద్ధరించాలంటూ బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

**మేడ్చల్** కుత్బుల్లాపూర్ లోని గండిమైసమ్మ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం జరిగింది. ఎంఎల్ సి శంభీపూర్ రాజు,ఎంఎల్ఏ వివేకానంద,ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు హజరయ్యారు.

ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ (రజతోత్సవసభ) బహిరంగసభ విజయవంతం చేసేందుకు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పార్టీనేతలతో గండిమైసమ్మ మేడ్చల్ జిల్లా (బిఆర్ఎస్ పార్టీ) కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది.

## అగ్ని ప్రమాదాలపై నిర్లక్ష్యం చూపించవద్దు

**విశాఖపట్నం** అగ్నిప్రమాదాలపై ఎలాంటి నిర్లక్ష్యం చూపించొద్దని విశాఖలో అగ్నిమాపకసిబ్బంది సూచిస్తున్నారు.అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రామ్ నగర్ లో అదికారులు,సిబ్బంది ఓ పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకునే చర్యల పట్ల అవగాహన కల్పించారు.అగ్ని ప్రమాదాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. తమకు ఫోన్ ద్వారా సమాచారం చేరవేస్తే వెంటనే నిమిషాల్లో మీ ముందు ఉంటామని సిబ్బంది పేర్కొన్నారు.అనంతరం అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయో వాటిని నివారించే పద్ధతులపై అవగాహన కల్పించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్

**హుజూరాబాద్ :** పేద కుటుంబంలో ఉండి పరిస్థితులు బాగోలేక ఆసుపత్రుల పాలైన వారిని సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 5 మండలాలు,2 పట్టణాలకు సంబంధించిన 183 లబ్దిదారులకు,76 లక్షల విలువచేసే చెక్కులను లబ్దిదారులకు స్వయంగా ప్రణవ్ అందజేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు వచ్చిన వెంటనే లబ్దిదారులకు అందజేస్తున్నామని, వారు వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిననాటినుండి 1,500 కోట్ల పై చిలుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని,అర్హులైన లబ్ధిదారులకు ఆదుకోవడంలో రాజకీయాలకతీతంగా ఉంటామని,సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో పార్టీ కార్యాలయానికి వచ్చిన వెంటనే అధికారులకు పంపించి చెక్కులు త్వరగా వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు

**- శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు...**

**జమ్మికుంట** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, అపర భద్రాద్రిగా పిలిచే ఈ క్షేత్రంలో 2025 సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు 13 రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ 13రోజులు కార్యక్రమాల్లో వేల మంది భక్తులు స్వామివార్లను దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావడం సంతోషంగా ఉందని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన చైర్మన్ ఇంగిలె రామారావు, అన్నారు. ఈ 13 రోజులు ఉత్సవాల్లో భాగంగా కళ్యాణం రోజు మరియు పెద్ద వ్రతం రోజు కలుపుకొని సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారి దర్శనానికి హాజరు కావడం జరిగిందని . భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ మరియు ధర్మకర్తల మండలి తరపున అన్ని ఏర్పాట్లు చేశామని . ధర్మకర్తల మండలి మరియు దేవస్థాన అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించామని . మాకు సహకరించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అన్నదానం ఏర్పాటు చేశారని . కార్యనిర్వాహణాధికారి, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది,వారికి మరియు వివిధ ప్రభుత్వ శాఖలు పోలీస్ ,రెవెన్యూ, మున్సిపల్ ,హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్ డబ్ల్యూ ఎస్,,ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పారిశుద్ధ కార్మికులు విద్యుత్ శాఖ మంచినీరు సప్లై, ఫైర్ సిబ్బంది, మజ్జిగ పంపిణీ చేసిన వారు, సేవా సమితి మహిళలకు, ప్రతి ప్రభుత్వ విభాగాల వారు తమ యొక్క సిబ్బందితో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను విజయవంతం కావడానికి ప్రత్యేకంగా సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు మండల ప్రజలకు దేవస్థానం యొక్క అధికారుల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కృప ఉండాలని ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన భగవత్ భక్తులకు మరియు మా ధర్మకర్తల మండలికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేశ్వర్,రవికిరణ్, గోపాల్ రెడ్డి, ,మలేష్, కిషన్ రెడ్డి, లావణ్యశ్రీనివాస్ ,చిరంజీవి,రామ్ రెడ్డి, నాగరాజు, మధుకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రాజేందర్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ జీతలకు మూడు కోట్లకు 10శాతం కమిషన్ ఇస్తే రిలీజ్ చేస్తారా

**- హాస్పిటల్ సూపరింటెండెంట్ పెండింగ్ జీతాల కోసం ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోలేదు**

**- కార్మికుల జీతలకు మూడు కోట్లు చెక్ ఇచ్చిన ఉపయోగం లేకుంటే**

**కరీంనగర్** కరీంనగర్ ప్రభుత్వ హాస్పటల్ వర్కర్స్ ఒ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హాస్పటల్ ముందు పెండింగ్ జీతాలు ఇవ్వాలని కార్మికులు విధులు బహిస్కరించి ధర్నా చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ జీతలకు డిఎమ్ఈ హైదరాబాద్ వారు మూడు కోట్లు చెక్ రిలీజ్ చేసిన ఇంకా పెండింగ్ లో ఉండటం ఏమిటని ప్రశ్నించారు. మూడు కోట్లకు 10శాతం కమిషన్ ఇస్తే రిలీజ్ చేస్తారా అని. ప్రశ్నించారు. అట్లా అయితే కార్మికులం అందరం కలసి బిచ్చమెత్తి ఇస్తామని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. వీరారెడ్డి కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ మేరకు గత వారం క్రితం సమ్మె విరమించినము కానీ పెండింగ్ జీతాలు ఇవ్వడంలో అధికారులు విఫలమైనరాని విమర్శించారు. కార్మికులు అంటేనే అధికారులు ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. మూడు నెలలు జీతాలు ఇవ్వకుంటే కార్మికులు ఎలా బతకాలని ప్రశ్నించారు. చేసిన పనికి జీతం ఇవ్వాలని ధర్నా చేస్తే అధికారులు కార్మికుల వద్దకు వచ్చి బెదిరిస్తున్నారని వాపోయారు. వరంగల్ నుండి లేదా కూలీలను తెచ్చి హాస్పటల్లో పనిచేపిస్తామని వారికీ రోజుకు 500/-లు ఇస్తామని ప్రభుత్వ హాస్పటల్ అధికారులు బెదిరింపులు చేస్తున్నారని అన్నారు. అవే డబ్బులు కార్మికులకు ఇస్తే చేస్తారు అంటే ఇవ్వమని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల జీతాల కోసం డిఎమ్ఈ హైదరాబాద్వారు 3కోట్ల చెక్ ఇచ్చిన ఫైనాన్స్ నుండి అప్రూవల్ రాలేదని కోర్రిలు పెడుతున్నారనీ అన్నారు. కార్మికుల జీతాల బడ్జెట్ కూడా ప్రభుత్వ ప్రభుత్వానికి 10 శాతం కమిషన్ ఇవ్వాలా అని ప్రశ్నించారు. పెండింగ్ జీతాలు వచ్చే వరకు విధులు బహిస్కరించి ధర్నా చేస్తామని అన్నారు. ప్రభుత్వాన్ని గొంతమ్మ కోరికలు కోరడం లేదని కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ప్రతినెల 5వ తేదీలోపు కార్మికులకు జీతాలు చెల్లించాలి. కార్మికులచే టాయిలెట్స్ బాత్రూమ్స్ క్లీనింగ్ చేయించకూడదని దీనికోసం ప్రత్యేక స్కావెంజర్ను నియమించాలని. కార్మికులకు గుర్తింపు కార్డులు రెండు జతల బట్టలు ఇవ్వాలని, పిఎఫ్ ఇఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శిలు పి. అరుణ్ టి. కళావతి నాయకులు సుమన్ మహేష్ మౌనిక రాజయ్య రజిత అరుణ కార్మికులందరు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-మంథని అగ్నిమాపక అధికారి శివశంకర వరప్రసాద్**

**మంథని** అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్ని మాపక కార్యాలయానికి ఈ నెంబర్ ద్వారా 87126 99204 సమాచారం ఇవ్వాలని మంథని అగ్నిమాపక అధికారి శివశంకర వరప్రసాద్ సుచించారు. అగ్ని మాపక వారోత్సవాల సందర్భంగా గురువారం మంథని పట్టణంలోని మాత శిశు ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రి, రేనే ఆసుపత్రి లో సిబ్బందికి, చికిత్స పొందుతున్న పేషంట్లకి మంథని అగ్నిమాపక అధికారి శివశంకర వరప్రసాద్ అగ్ని ప్రమాదాలు జరిగినపుడు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహనా కల్పించారు.

ఇందులో భాగంగా ఆసుపత్రిలలో అగ్ని మాపక నివారణ కరపత్రాలు పంచుతూ అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యాలపై తగు సూచనలు ఇచ్చారు. మంటలు ఎగిసిపాడుతున్న సమయంలో ఏలా అదుపు చేయాలో ప్రమాదల బారిన పడకుండా తమను తాము ఏలా రక్షించు కోవాలి అనే అంశాలపై పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మన్ దేవేందర్, ఫైర్ మన్ నరేందర్, ప్రశాంత్, డ్రైవర్ ఆపరేటర్ రమేష్, నాగరాజు పాల్గొన్నారు

## డాక్టరేట్ అందుకున్న తిరునగరి వెంకటేశ్వర స్వామి




హైదారాబాద్(ప్రశ్న న్యూస్) గత 20 సంవత్సరాలనుండి ఎలక్ట్రో మాగ్నిటిక్ ఫీల్డ్ రేడియేషన్ పైన తిరునగరి వెంకటేశ్వర స్వామి అనేక ప్రయోగాలు చేశారు. మొబైల్ రేడియేషన్, ఫ్రిడ్జ్ రేడియేషన్, టివి రేడియేషన్, ఏసీ రేడియేషన్, మిక్సీ, వాషింగ్ మిషన్ ల నుండి వచ్చే హానికరమైన రేడియేషన్ నుండి మానవాళిని, బయోడైవర్సిటీ ని కాపాడేందుకు యాంటీ రేడియేషన్ డివైస్ లను తయారుచేసి కొన్ని వేల రేడియేషన్ అవేర్నెస్ ప్రోగ్రాం లు నిర్వహించి ప్రభుత్వ మన్ననలు పొందారు. ప్రస్తుతం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉత్తమమైన బిల్డర్స్ ద్వారా శాశ్వత రేడియేషన్ ఫ్రీ హోమ్స్ నిర్మిస్తున్నారు. ఇంతటితో ఆగకుండా ప్రజలను సంపూర్ణ ఆరోగ్య వంతులను చేసేందుకు మరో అద్భుతమైన ఆవిష్కరణ చేసారు. అనారోగ్యం పాలు చేస్తున్న రసాయన ఎరువులు, పురుగు మందుల పైన అనేక ప్రయోగాలు చేసి జి టెల్ అమృతా హార్ ఎల్ ఈడి బాక్స్ ని సృష్టించి బయో మెడికల్, ఎలక్ట్రికల్ సేఫ్టీ, ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ సర్టిఫికేషన్ సాధించారు. ఫర్టిలైజర్, పెస్టిసైడ్ ప్రభావిత మైన కూరగాయలు, పండ్లు, ధాన్యాలు ఈ జి టెల్ అమృతాహార్ బాక్స్ లో ఉంచినట్లయితే కేవలం 20 నిమిషాలలో వీటిలో ఉన్న ఫర్టిలైజర్ ఎఫెక్ట్, పెస్టిసైడ్ ఎఫెక్ట్ తగ్గిపోతుందని ల్యాబ్ ద్వారా ధ్రువీకరించారు. ఇన్ని అద్భుత మైన ఆవిష్కరణలు సాధించిన తిరునగరి వెంకటేశ్వర స్వామి కి ప్రస్తుతం గాడ్ సన్ హోలీ స్పిరిట్ మినిస్ట్రీస్ అఫిలియేటెడ్ విత్ డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ, టెక్సాస్, యుఎస్ ఎ. ద్వారా హానరి డాక్టరేట్ ఇన్ సోషల్ సర్వీస్ ప్రధానం చేశారు.

## నకిలీ వైద్యుడిని అదుపులోకి తీసుకున్న మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు



నాచారం (ప్రశ్న న్యూస్) నాచారం పీఎస్ పరిది మల్లాపూర్ లో నకిలీ ధ్రువపత్రాలతో వైద్యం చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. క్లినిక్ లో తనిఖీ చేసి రోగుల ఆరోగ్యంతో చెలగాటాడుతున్న నకిలీ వైద్యుడిని ఎస్ ఓ ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నకిలీ వైద్యుడు బాబీ బికాస్ గా గుర్తించారు. కేసు నమోదు చేసి నాచారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని లాస్య అభినందించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్




ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) జాతీయ స్థాయి ఇండియన్ నేషనల్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినా విద్యార్థిని లాస్య ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి అధ్యక్షతన అభినందించి బహుమతిని(ల్యాప్ టాప్, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్) అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి దుంపేటి లాస్య నీ శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఎ .జి.యం అన్నపూర్ణ అకాడమిక్ కోఆర్డినేటర్ రాంబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ విజయ్ కుమార్, రవీందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**మా జర్నలిస్ట్ కూతురికి అభినందనలు**

ఎల్లారెడ్డిపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గౌరీ శంకర్ కూతురు లాస్యకి జాతీయస్థాయి ఇండియన్ నేషనల్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ తరఫున అభినందనలు తెలిపారు.

## పలు గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**- మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండలంలోని దుంద్రపల్లి,కోరేం,మల్కాపూర్, తడగొండ,రత్నంపేట, దేశాయిపల్లి,మన్వాడ, మల్లాపూర్ గ్రామాల్లో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ మండల శ్రేణులు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు , మహిళా సంఘ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# యువతను మత్తు పదార్థాల బానిసత్వం నుండి రక్షించాలి

**-తల్లిదండ్రులబాధ్యత కీలకం**

**- గంజాయి నిర్మూలనలో పోలీసులు విశేష కృషి చేస్తున్నా...**

**కుటుంబాల జాగ్రత్తే యువత భవిష్యత్తు ను నిర్ణయిస్తుంది**

**- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ప్రతి మనిషికి తన భవిష్యత్తు ఎంతో విలువైంది. కానీ ప్రస్తుతం గంజాయి వంటి మత్తు పదార్థాల మాయలో పడిన యువత,తమ జీవితాన్ని తామే నాశనం చేసుకుంటున్నారు. ఎంజాయ్ చేయాలనే ఆలోచన నుండే మొదలవుతుంది చీకటి ప్రయాణం.

**- పోలీసుల కఠిన చర్యలు**

ఇటీవలి కాలంలో పోలీసు శాఖ గంజాయి వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతోంది. ఊహకు మించి గంజాయి పట్టుబడుతుంది. విద్యార్థులు కూడా మత్తు పదార్థాల రవాణాలో భాగస్వాములవుతుండటం దురదృష్టకరం. కొన్ని ప్రాంతాల్లో స్కూల్స్, కాలేజీల వద్ద ప్రత్యేక దాడులు నిర్వహించి పలువురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. "ఇది కేవలం నేరంగా కాదు, సమాజాన్ని విచ్చిన్నం చేసే విషయంలో మారుతుంది" అంటున్నారు పోలీసు ఉన్నతాధికారులు.

**- తల్లిదండ్రుల బాధ్యత కీలకం**

ఈ సమస్యను కేవలం పోలీసు శాఖ మాత్రమే ఎదుర్కోలేదు. ఇంట్లోనే మొదలవ్వాలి మార్పు... తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రేమతో కూడిన గమనిక చూపాలి. వారితో రోజూ మాట్లాడాలి,వారి మనోభావాలు అర్థం చేసుకోవాలి. "నాపిల్లాడు ఏమీ చేయడు" అన్న అంధ నమ్మకాన్ని విడిచిపెట్టాలి. అవసరమైతే కౌన్సిలింగ్ సాయం తీసుకోవడంలో తప్పు లేదు.

**- యువతకు పట్టణ సీఐ వీరప్రసాద్ సందేశం**

గంజాయి ఇస్తున్న తాత్కాలిక ఉల్లాసం, జీవితాంతం మిగిలే నష్టానికి దారితీస్తుంది. ఉద్యోగ అవకాశాలు, కుటుంబ గౌరవం, ఆరోగ్యం %-% అన్నింటినీ తాకట్టు పెట్టే మత్తు మాయలోకి వెళ్లకండి. నిజమైన ఆనందం, నిజమైన విజయాలు స్వచ్ఛమైన జీవనశైలిలోనే దాగివున్నాయని తెలుసుకోవాలి.

**మాట చివరకి**

పోలీసులు గంజాయి నిర్మూలన కోసం విశేషంగా ప్రయత్నిస్తుండగా, తల్లిదండ్రులు, విద్యావ్యవస్థ, సమాజం కలిసికట్టుగా ముందడుగు వేస్తేనే ఈ మహమ్మారి నుంచి యువతను రక్షించవచ్చు. ప్రతి యువతీ యువకుడు "నా జీవితం నాకు ముఖ్యం" అనే స్పష్టతతో ముందుకు సాగాలని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ వెల్లడించారు.

# కేసీఆర్ రజతోత్సవ సభకు శుభ సందేశంగా చల్మెడ ర్యాలీ

**- వేములవాడ-వరంగల్ దిశగా బీఆర్ఎస్ శంఖారావం**

**- చల్మెడ లక్ష్మీనరసింహారావు నేతృత్వంలో మోత మోగించిన బైక్ ర్యాలీ**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ ఆత్మగౌరవ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన బిఆర్ఎస్ పార్టీ, స్థాపించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ వద్ద రజతోత్సవ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభను ఘనవిజయంగా నిర్వహించాలని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు.గురువారం ఆయన 'ఛలో వరంగల్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లుగా ప్రజల హక్కుల కోసం పోరాడుతోంది. ఈ సందర్భాన్ని రాష్ట్రం మొత్తానికి గుర్తుండిపోయేలా జరుపుకుందాం. వరంగల్ సభకు ప్రతి ఒక్కరూ తరలిరావాలి" అన్నారు.

**- బైక్ ర్యాలీతో బలం ప్రదర్శించిన బిఆర్ఎస్..!**

సభ ప్రచారాన్ని ఉధృతం చేస్తూ బిఆర్ఎస్ నాయకత్వం భారీ బైక్ ర్యాలీ నిర్వహించింది. చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, యూత్ వింగ్ నాయకులు పాల్గొని మల్లారం రోడ్డు చౌరస్తా వరకు మోత మోగించారు. గోడలపై కేసీఆర్ పేరు రాసి సభ పట్ల అభిమానాన్ని చాటారు. వేములవాడ నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిస్తూ%ా% "ఛలో వరంగల్ – తెలంగాణ గర్వోత్సవ సభ వైపు ప్రతి అడుగు" అనే నినాదంతో ముందుకు సాగుతోంది బిఆర్ఎస్ పార్టీ...!

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించిన మండల జర్నలిస్టులు



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా బోయినిపల్లి మండల జర్నలిస్టులు కలిసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.మీడియా అకాడమీ చైర్మన్ ను సన్మానించిన వారిలో టీయుడబ్ల్యుజె హెచ్-143 యూనియన్ సభ్యులు గడ్డం తిరుపతి(మన తెలంగాణ), శరత్ (వి6),తదితర జర్నలిస్టులు ఉన్నారు.

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శ



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండలంలోని మాన్వాడ గ్రామానికి చెందిన కరీంనగర్ జిల్లా సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ (కెడిసిసి)వేసిరెడ్డి దుర్గారెడ్డి ఇటీవల స్పైన్ (వెన్నెముక)ఆపరేషన్ చేసుకొని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, భగవంతుని కృపా కటాక్షాలతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, మనో ధైర్యాన్ని కల్పించారు.

## పామిడి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఘనంగా వర్ధంతి : మోహన్ నాయక్



పామిడి (ప్రశ్న న్యూస్ )మండలం ఎద్దులపల్లి గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్ పాఠశాలలోఆవరణంలో హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, మోహన్ నాయక్ విద్యార్థినులతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. బి. మోహన్ నాయక్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ రాష్ట్రపతిగా తన అమూల్యమైనసేవలు అందించి, ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచిన మహనీయులు అని కొనియాడారు., డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు భారతీయులపై ఎన్నో అరచాలను అరికట్టాడని భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్రం లభించడంలో ఎనలేని కృషి చేశారని తెలిపారు అలాంటి మహనీయుని వర్ధంథిని జరుపుకోవడవడం అదృష్టం అని విద్యార్థులు, విద్యార్థినులు దేశనాయులను ఆదర్శంగా తీసుకుని గొప్ప వాళ్ళుగా ఎదగాలని అక్షాంకించారు ఈకార్యక్రమలో హరితదివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ ఉపాధ్యాయులు, విద్యార్థినులు, చంద్రకళ సావిత్రి మంజుల ధనలక్ష్మి వరలక్ష్మి సలమ్మ భార్గవి బాయి మౌనిక బాయి పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం లో జగిత్యాల నియోజకవర్గ పంచాయతీ రాజ్,వెటర్నరీ,హెల్త్ అధికారులతో, జగిత్యాల పురపాలక సంఘ కార్యాలయం లో పురపాలక అధికారులతో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో మంజూరైన పల్లెదావకాన బస్తీ దావకానాల పూర్తి అయిన, కావల్సిన పనుల పురోగతిపై చర్చించడం జరిగిందని తెలిపారు.జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన అంగన్వాడి కేంద్రాల నిర్మాణ పనుల విషయంలో అధికారులను ఆరా తీయడం జరిగిందని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గం లోని రాయికల్, జగిత్యాల, వెల్దుర్తి , తుంగూర్ ,రెచపల్లి గ్రామాల్లో పశు దవాఖానలు నూతన,అదనపు పనుల విషయం లో చర్చించడం జరిగిందని తెలిపారు. జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ లో 3 కోట్ల తో నిర్మిస్తున్న బాలసదన్ నిర్మాణ పనులను,అదనంగా ఉన్న 75లక్షల నిధులు పనుల సద్వినియోగం పై చర్చించడం జరిగిందని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయిన సి ఆర్ ఆర్ నిధులు 30కోట్ల టెండర్ ప్రక్రియ,పనుల త్వరిత గతిన పూర్తి చేయడం పై చర్చించడం జరిగిందని తెలిపారు. జగిత్యాల మున్సిపల్ లో 5 కోట్ల నిధులు ఉండగా పనుల కేటాయింపు పై ,పట్టణంలో పారిశుధ్యం,త్రాగు నీరు డంపింగ్ యార్డు విషయం లో చర్చించడం జరిగిందని తెలిపారు. డంపింగ్ యార్డు నిర్వహణ,తడి పొడి చెత్త నిర్వహణ పై ప్రజలలో చైతన్య పరచడం,అమలు చేసే అవకాశం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ ప్రమోద్, ఈఈ లక్ష్మణ్ రావు, జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్ , కమిషనర్ స్పందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్వయిజరీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్) జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని వారి నివాసం లో తెలంగాణ రాష్ట్ర ఎన్నారై పాలసీ అడ్వయిజరీ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసిరాని తెలిపారు.ఎన్నారై పాలసీ పై అధ్యయనం చేయడానికి అడ్వయిజరీ కమిటీని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిశాంతి కుమారిజి.ఓ. విడుదల చేశారు.రెండేళ్ల కాలపరిమితి గల ఈకమిటీ చైర్మన్ గా ఇండియన్ ఫారిన్ సర్వీస్ రిటైర్డ్ అధికారి,అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ గా గల్ఫ్వలసల నిపుణులు మందభీంరెడ్డి లను నియమించారు.ఈ సందర్భంగా జగిత్యాల లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవగా, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.గల్ఫ్ ఎన్నారై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ప్రవాసీ కార్మిక నాయకులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, డా. లిజీ జోసెఫ్, చెన్నమనేని శ్రీనివాస రావు, కొట్టాల సత్యంనారా గౌడ్, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల లను కమిటీ సభ్యులుగా నియమించారు.

# ‘ఓదెల 2’ రివ్యూ..

## – సీక్వెల్ ఎలా ఉందంటే!



- సినిమా పేరు: ఓదెల 2
- తారాగణం: తమన్నా, హెబ్బాపటేల్, వశిష్ట ఎన్.సింహా..
- దర్శకత్వం: అశోక్‌తేజ - దర్శకత్వ పర్యవేక్షణ: సంపత్ నంది
- నిర్మాత: డి.మధు




ఓటీటీ హిట్ ‘ఓదెల రైల్వే స్టేషన్’కు సీక్వెల్‌గా ‘ఓదెల 2’ వస్తుంది అనగానే ఈ సినిమాపై ఆడియన్స్‌లో ఆసక్తి నెలకొంది. శివశక్తిగా తమన్నా లుక్ విడుదల చేసినప్పట్నుంచీ సినిమాపై అంచనాలు మొదలయ్యాయి. దర్శకుడు సంపత్‌నంది రచన అందించడంతోపాటు ఈ సినిమా నిర్మాణంలో కూడా భాగం అవ్వడం, ‘కాంతారా’ఫేం అజనీష్ లోక్‌నాథ్ సంగీతాన్నందించడం మరీ ముఖ్యంగా నిర్మాత మధు చేసిన ప్రమోషన్స్ సినిమాకు మంచి బజ్‌ని తీసుకొచ్చాయి. మరి అందరి అంచనాలనూ ‘ఓదెల 2’ అందుకుందా? తొలిపార్ట్ విజయాన్ని ఈ మలిపార్ట్ కూడా కొనసాగించిందా? అనే విషయాలు తెలియాలంటే ముందు కథలోకి వెళ్లాలి.

### కథ:

ఊళ్లో ఆడవాళ్ల ఉసురు పోసుకుంటున్నాడన్న విషయం తెలిసి, భర్త తిరుపతి(వశిష్ట ఎన్.సింహా)ని భార్య రాధ(హెబ్బాపటేల్) నరికి చంపి అతని తలతోపాటు పోలీస్టేషన్‌కి వెళ్లి లొంగిపోవడంతో ‘ఓదెల రైల్వేస్టేషన్’ కథ ముగిసింది. రాధ జైలుకు వెళ్లింది. తిరుపతి శవానికి పోస్ట్‌మార్టం పూర్తయింది. బాడీని ఇంట్లోవారికి అందజేశారు. తిరుపతి శవాన్ని ఊళ్లోకి తీసుకొచ్చారు. ఊళ్లోజనం ఉసురు పోసుకున్నాడన్న కసితో ఊళ్లోవారెవరూ తిరుపతి శవాన్ని చూడ్డానికి కూడా రాలేదు. సరికదా.. అతని ఆత్మని కూడా శిక్షించాలని నిర్ణయించుకుంటారు. ఊరి పూజారి సలహా మేరకు అతని శవాన్ని నిలువనా నిలబెట్టి, అతని శరీరాన్ని కోడి నెత్తురుతో తడిపి, ఊళ్లో జనం గోళ్లు మూటగట్టి.. ఆ మూటతో సహా అతన్ని పాతిపెడతారు. అలా నిలువునా పాతిపెడితే అతని ఆత్మకు శాంతి క్షోభకు గురి అవుతుందని వారి నమ్మకం. ఊరి జనం చేసిన పనివల్ల తిరుపతి ఆత్మ నిజంగానే క్షోభ చెందుతుంది. ఆ బాధ కాస్తా పగగా మారుతుంది. తను దెయ్యంగా మారతాడు. ఊర్లో కొత్తగా పెళ్లయిన జంటల్నీ టార్గెట్ చేసి, భయంకరంగా చంపతుంటాడు. వేరేవాళ్ల శరీరాల్లోకి ప్రవేశించి వారి ద్వారా తన కార్యాన్ని పూర్తి చేస్తుంటాడు. ఈ చర్యలవల్ల అమాయకులు బలైపోతుంటారు. అలాంటి సమయంలో తరుణోపాయం కోసం ఊరిజనం జైల్లో ఉన్న రాధను కలుస్తారు. ‘వాడ్ని చంపింది నువ్వే. ఇప్పుడు కాపాడాల్సింది నువ్వే’ అని ప్రాధేయపడటంతో రాధ తన అక్క భైరవి(తమన్నా) గురించి ఊరు జనాలకు చెబుతుంది. ఈ దెయ్యం ఆటకట్టించే శక్తి భైరవికి మాత్రమే ఉందని రాధ ఊరి జనాలకు చెప్పడంతో ఊరిజనం భైరవిని వెతికే ప్రయత్నాలు మొదలుపెడతారు. తన జీవితాన్ని శివుడికే అంకితం చేసిన నాగసాధు భైరవి. మరి భైరవిని ఊరుజనం ఎలా చేరారు? ఊరికి పట్టిన పీడను భైరవి ఎలా వదిలించింది? ఈ క్రమంలో క్షుద్రశక్తితో భైరవి చేసిన పోరాటం ఏంటి? అనేదే మిగతా కథ.

### విశ్లేషణ

సూపర్ నాచురల్ థ్రిల్లర్ సినిమాలంటే లాజిక్కులు వెతకనక్కర్లా. సినిమాను ఆసక్తికరంగా తీస్తే చాలు సినిమా హిట్. గతంలో చాలా సినిమాలు అందుకు ఉదాహరణ. ఈ సినిమా కథ విషయానికొస్తే.. ఇందులో కొత్తదనం ఏమాత్రం లేదు. రచయిత, దర్శకత్వపర్యవేక్షకుడైన సంపత్‌నంది చెప్పినట్టు ‘ఆత్మ వర్సెస్ పరమాత్మ’ అంతే ఈ సినిమా. ఈ పాయింట్‌తో తెలుగుతెరపై లెక్కకు మించిన కథలొచ్చాయి. విజయాలను కూడా అందుకున్నాయి. ఇలాంటి సినిమాల్లో ట్విక్లైమాక్స్ ఏంటో ఆడియన్స్‌కి తెలుసు. ఆ తెలిసిన విషయాన్ని కొత్తగా చూపిస్తే సినిమా గట్టెక్కినట్టే. ఈ విషయంలో దర్శకుడు అశోక్‌తేజా కొంతమేర సక్సెస్ అయ్యాడు. ఫస్ట్ షాట్ నుంచే కథపై ఆసక్తిని కలిగించాడు. ప్రథమార్థం అంతా ‘అరుంధతి’ సినిమాను గుర్తు చేస్తుంది. అందులో పశుపతిని అరుంధతి సమాధి చేసినట్టుగానే ఇందులో తిరుపతిని ఊరిజనం సమాధి చేస్తారు. అందులో పశుపతి ఉగ్రభూతంగా మారినట్టుగానే ఇందులోనూ తిరుపతి దెయ్యంగా మారతాడు. అందులో షయాజీ షిండే పాత్రను గుర్తు చేసేలా ఇందులో మురళీశర్మ పాత్ర కనిపించింది. భైరవి పాత్ర ఎంటరైనప్పట్నుంచీ కథ మరోమలుపు తీసుకుంది. అక్కడ్నుంచీ తిరుపతి ఆత్మ, భైరవి మధ్య జరిగే సంఘటనలు ఆడియన్స్‌కి గూజ్‌బంప్స్ తెప్పిస్తాయి. ఓ దశలో తిరుపతి ఆత్మను భైరవి ప్రతిఘటించలేని పరిస్థితి రావడం, తిరుపతి ఆత్మ విశృఖలత్వం.. ఇవన్నీ ఉత్కంఠకు గురిచేస్తాయి. అయితే.. పతాక సన్నివేశం మాత్రం అనుకున్న స్థాయిలో అనిపించలేదని చెప్పొచ్చు.

### నటీనటులు

ఇందులో దెయ్యంగా మారిన తిరుపతి పాత్రను వశిష్ట.ఎన్.సింహా నటించాడు. ‘అరుంధతి’లో పశుపతి స్థాయిలో ఆ పాత్రను సంపత్ నంది డిజైన్ చేశారు. ఆ స్థాయి పర్‌ఫార్మెన్స్‌ని మాత్రం వశిష్ట.ఎన్.సింహా ఇవ్వలేకపోయాడని చెప్పొచ్చు. అయితే.. తన స్థాయికి గొప్పగానే నటించాడు. నాగసాధు భైరవిగా తమన్నా చాలా బాగా నటించింది. ఆమె పాత్రను లేడీ అఖండ అనొచ్చు. ఓ విధంగా ‘అఖండ’లో బాలకృష్ణ పాత్రను ప్రేరణగా తీసుకొని ఆ పాత్రను డిజైన్ చేశారా అనిపిస్తుంది. కొన్ని సంభాషణలు కూడా ‘అఖండ’ను గుర్తుకు తెస్తాయి. తమన్నా కూడా చాలా కష్టపడి నటించింది. ఆమె ఆహార్యం కూడా బావుంది. హెబ్బా పటేల్ అభినయానికి ఆస్కారమున్న మంచి పాత్ర చేసింది. ఉన్నంతలో తను కూడా బాగా చేసింది. మిగతా నటీనటులంతా పరిధిమేర తమ పాత్రకు రక్తికట్టించారు.

## పవన్ చిత్రంలో శింబు పాట



తమిళ హీరో శింబుకి పాటలు పాడటంలో కూడా చక్కటి ప్రావీణ్యం ఉన్న విషయం తెలిసిందే. తమిళ, తెలుగు భాషల్లో ఆయన ఇప్పటికే తనదైన గాత్రంతో సంగీత ప్రియుల్ని ఆకట్టుకున్నారు. తాజాగా ఆయన పవన్‌కల్యాణ్ ‘ఓజీ’ (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) చిత్రంలో ఓ పాటను ఆలపించారు. ఈ విషయాన్ని చిత్ర సంగీత దర్శకుడు తమన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ‘ఓజీ’ చిత్రంలో శింబు పాట పాడనున్నారని గతంలోనే వార్తలొచ్చాయి. తాజాగా తమన్ ప్రకటనతో అది నిజమని రుజువైంది. ‘ఫైర్ స్టార్మ్’ పేరుతో కంపోజ్ చేసిన ఈ పాటకు శింబు వాయిస్ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. ‘ఓజీ’ సినిమా షూటింగ్ పునఃప్రారంభమైన తర్వాత ఈ పాటను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్, ఇమ్రాన్ హష్మీ, అర్జున్‌దాస్, ప్రకాష్‌రాజ్ తదితరులు ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. ఇంకా కొంతభాగం చిత్రీకరణ మిగిలి వుంది. రాజకీయ కార్యకలాపాలకు కాస్త విరామం ప్రకటించి త్వరలో ఈ సినిమా షూట్‌లో పవన్‌కల్యాణ్ జాయిన్ అయ్యే అవకాశాలున్నాయని తెలిసింది.



## ఫాలోవర్స్ ఉంటే ఏం లాభం?

అగ్ర కథానాయిక పూజాహెగ్డే ప్రస్తుతం ‘రెట్రో’ చిత్ర ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మే 1న విడుదలకానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సోషల్‌మీడియా గురించి పూజాహెగ్డే ఆసక్తికరమైన కామెంట్స్ చేసింది. తనకు ఇన్‌స్టాగ్రామ్‌లో 3కోట్ల మంది ఫాలోవర్స్ ఉన్నారని, అంతమాత్రాన వారందరూ టికెట్లు కొని సినిమాలు చూస్తారని గ్యారంటీ ఇవ్వలేం కదా అని వ్యాఖ్యానించింది. ‘సోషల్‌మీడియా చాలా భిన్నమైన ప్రపంచం. ఏది నిజమో నిర్ధారణ చేసుకోలేం. కొంతమంది తారలకు 50లక్షల మంది ఫాలోవర్స్ మాత్రమే ఉంటారు. కానీ బాక్సాఫీస్ వద్ద వాళ్ల సినిమాలకు మంచి వసూళ్లు లభిస్తాయి. అందుకే వృత్తిపట్ల అంకితభావంతో ఉంటూ బయటి వారి నుంచి సినిమా తాలూకు ఫీడ్‌బ్యాక్‌ను తీసుకోవాలి. అప్పుడే వాస్తవాలు తెలుస్తాయి’ అని పూజా హెగ్డే చెప్పింది. ప్రస్తుతం ఆమె మాటలు వైరల్‌గా మారాయి. లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ‘రెట్రో’ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో సూర్య గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఈ సినిమా నిర్మాణంలో సూర్య భాగస్వామిగా ఉన్నారు.

## చౌర్య పాఠంలో ఏముంది?



ఇంద్రారామ్, పాయల్ రాధాకృష్ణ జంటగా నటిస్తున్న చిత్రం ‘చౌర్య పాఠం’. నిఖిల్ గొల్లమారి దర్శకత్వంలో నక్కిన త్రినాథ రావు నిర్మిస్తున్నారు. ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకురానుంది. క్రైమ్ ఎలిమెంట్స్, డార్క్ హ్యూమర్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. బుధవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత త్రినాథ రావు నక్కిన చిత్ర విశేషాలు తెలియజేస్తూ.. చౌర్య పాఠం అంటే దొంగతనం చేయడానికి నేర్చుకునే ట్రిక్కులు కాదని, ఒక అవసరం కోసం దొంగతనం చేయాల్సి వచ్చినప్పుడు, ఈ క్రమంలో నేర్చుకునే విషయాలని తెలిపారు. ఈ డార్క్‌హ్యూమర్ క్రైమ్ కామెడీ కథలో చక్కటి లవ్‌స్టోరీ ఉంటుందని, సాంకేతికంగా అన్ని అంశాల్లో ఉన్నతంగా కనిపిస్తుందని ఆయన చెప్పారు. ప్రేక్షకులను ఆద్యంతం థ్రిల్‌కు గురిచేసే కాన్సెప్ట్‌తో ఈ సినిమా తీశామని దర్శకుడు నిఖిల్ తెలిపారు. ఈ చిత్రానికి కథ, కెమెరా: కార్తీక్ ఘట్టమనేని, సంగీతం: దావ్‌జాంద్, నిర్మాత: నక్కిన త్రినాథ రావు, రచన–దర్శకత్వం: నిఖిల్ గొల్లమారి.

## 2209లో జరిగే కథ



కన్నడ అగ్ర హీరో కిచ్చా సుదీప్ ‘2209’ పేరుతో ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. 2209లో జరిగే కథ ఇది. అనుప్ భండారి దర్శకుడు. ‘హనుమాన్’ చిత్ర నిర్మాణ సంస్థ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మించనున్నారు. బుధవారం ఈ సినిమా షూటింగ్‌ను మొదలుపెట్టారు. భారతీయ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ కథల పరంపరలో ఇదొక వినూత్నమైన ప్రయోగమని, ఓ సాహస యాత్రను ఆవిష్కరిస్తూ ఆద్యంతం థ్రిల్లింగ్‌గా సాగుతుందని, ప్రేక్షకులకు సరికొత్త థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: అనూప్ బండారి.

## ఇప్పటివరకూ రాని కాన్సెప్ట్



శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా మూవీ ‘45’. అర్జున్ జన్యా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఉమా రమేష్ రెడ్డి, ఎం.రమేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. త్వరలో విడుదలకానుంది. బుధవారం టీజర్‌ను లాంచ్ చేశారు. ఇప్పటివరకు ఇండియన్ స్క్రీన్‌ప్లే రానటువంటి కాన్సెప్ట్ ఇదని, సనాతన ధర్మం గురించిన అంశాలు కూడా ఉంటాయని నిర్మాత తెలిపారు.

నేటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టే చిత్రమిదని దర్శకుడు పేర్కొన్నారు. ఈ సినిమాలో తన పాత్ర చాలా కొత్తగా ఉంటుందని, క్లాస్..మాస్ ప్రేక్షకుల్ని మెప్పించే అన్ని అంశాలుంటాయని ఉపేంద్ర చెప్పారు. దర్శకుడు తనకు ఈ కథను నాలుగు నుంచి ఐదు నిమిషాల పాటు చెప్పాడని, అందుకే 45 అని టైటిల్ పెట్టామని శివరాజ్ కుమార్ తెలిపారు. ఈ చిత్రానికి కథ, సంగీతం, దర్శకత్వం: అర్జున్ జన్యా.

## లాడ్జీ నిర్వాహకులు లాడ్జీలలో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

- లాడ్జీలలో ఉండటానికి వచ్చే వారి వివరాలు తప్పకుండా నమోదు చేయాలి
- లాడ్జీల కేంద్రగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- లాడ్జీలలో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాం
- వేములవాడ లో సీసీ కెమెరాలు లేని 4 లాడ్జీల నిర్వాహకులకు నోటీసులు జారీ
- జిల్లా ఎస్పీ : మహేష్ బి గితే



వేములవాడ ,(ప్రశ్న న్యూస్) లాడ్జీలలో బస కోసం వచ్చే వారి భద్రత దృష్ట్యా లాడ్జీ యజమానులు, నిర్వహకులువిధిగా లాడ్జీలలో సీసీ కెమెరాల ఏర్పాటు తో పాటుగా లాడ్జీలలో బస కోసం వచ్చే వారి వివరాలు తప్పని సరిగా నమోదు చేయాలని, లాడ్జీలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బుధవారం వేములవాడ పట్టణ పరిధిలోని లాడ్జీలలో 10 టీమ్ లు గా ఏర్పడి 50 లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి లాడ్జీలలో సీసీ కెమెరాలు లేని 04 లాడ్జీలకు "తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్మెంట్ యాక్ట్" ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగిందని,సదరు లాడ్జీ యజమానులు నిర్ణీత సమయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోని యెడల జరిమానా,కేసులు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లాడ్జీలలో అసాంఘిక కార్యాలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని,పోలీస్ శాఖ లాడ్జీలను ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,లాడ్జీలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డులు,ఇతర గుర్తింపు కార్డులు తప్పకుండా తీసుకొని రికార్డులు నిర్వహించాలని, లాడ్జీలలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని,ఎవరైనా కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం అందించాలని సూచించారు.

### నోటీసులు జారీ చేసిన లాడ్జీల వివరాలు..

విఘ్నేశ్వర లాడ్జీ, దేవన్న లాడ్జీ, రేణుకామాత లాడ్జీ, చిట్టిబాబు కాంప్లెక్స్ లాడ్జీలకు నోటీసులు జారీ చేశారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
- గుండెల్లి కళ్యాణ్ కుమార్, మల్లారపు ప్రశాంత్
- ఎస్.ఎఫ్.ఐ. ఐదో రాష్ట్ర మహాసభల గోడప్రతి ఆవిష్కరణ




వేములవాడ, (ప్రశ్న న్యూస్) ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, మల్లారపు ప్రశాంత్ అన్నారు గురువారం జిల్లా కేంద్రంలో రాష్ట్రమహాసభల వాల్ పోస్టర్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు ఈనెల ఏప్రిల్ 25 ,26, 27 ,తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగనున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడిచినా కూడా విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విఫలమైందన్నారు. పెండింగ్లో ఉన్న దాదాపు రూ.8 వేల కోట్ల వరకు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు మౌళిక సదుపాయాలు లేక సతమతమవుతున్నారన్నారు. రాష్ట్రానికి ఇప్పటీ వరకు విద్యశాఖ మంత్రి లేకపోవడం చాలా విచారకరమని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నార న్నారు. ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మేధావులతో చర్చించి రాబోవు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు, ఎజెండాలను ఎంచుకొని భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలు చేసే విధంగా ముందుకు వెళ్తామన్నారు.ఈ మహాసభలకు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సామల్ల సాయి, భరత్, కదారీ శివ, నాయకులు శ్రీధర్, రాబిన్సన్, సాయి, చరణ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవే పరమావధిగా బాధ్యతలు స్వీకరించిన మంథని తహశీల్దార్. కుమారస్వామి.



మంథని ( ప్రశ్న న్యూస్) నూతన బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ రెండు నెలల అనంతరం కూర్కపోయిన సమస్యలను త్వరితగతి పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని దృఢ సంకల్పంతో వచ్చిన ఎమ్మార్వో కి మీసేవ ఆపరేటర్లు ఆయనను గౌరవించి శాలువతో ఘనంగా సన్మానించారు.మంథని నూతన తహశీల్గాగా బాధ్యతలు స్వీకరించిన కుమారస్వామిని మంథని మండలంలోని పౌర సంబంధాలను మెరుగుపరిచి ప్రజలకు చేదోడు బాదోడుగా ఉండి పరస్పర సహాయ సహకారాలు అందించి పెద్దపెల్లి జిల్లాలో మంథని మండలాన్ని అత్యున్నత స్థాయిలో ఉంచి రైతులతో పాటు వారి సమస్యలను కూడా పరిష్కరిస్తారని ప్రజల ఆశిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసి రైతుల కష్టాలను వేణు వెంటనే పరిష్కరిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. శ్రీధర్ బాబు ఆశీస్సులతోటి మండలాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తారని కలెక్టర్ ప్రగతి పతాన్ని వమ్ము చేయకుండా ముందుకు నడుస్తారని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అట్టెం రాజేందర్, ప్రయాకర్రావు చంద్ర శేఖర్, శ్యామ్, పుప్పాల సతీష్, బండారి రమేష్, పర్షవేన సతీష్, మేడి వెంకటేశ్వర్లు, మేడి జగన్, కాయితోజు సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలుగకుండా వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు

- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ : శైలజా రామయ్యర్
- శృంగేరి పీఠం అనుమతులు తీసుకొని జూన్ నుంచి ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభిస్తాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్
- రాజన్న దర్శనం అనంతరం దర్శించుకుని మీడియా సమావేశం నిర్వహించిన దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ లో పర్యటించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్,రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లతో కలిసి శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ దేవాలయ ఆలయ అభివృద్ధి కోసం రూ. 38 కోట్లు ప్రకటించారని అన్నారు. ఆగమ శాస్త్రం,వాస్తు అంశాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం పునః నిర్మాణం చేపట్టాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,లి దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తీర్ణం అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.76 కోట్లు , అన్నదాన సత్రానికి రూ.35 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధి,పట్టణ అభివృద్ధి సమాంతరంగా జరగాలనే లక్ష్యంతో రోడ్డు వెడల్పు పనులకు రూ.47 కోట్లు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. అన్నదానం సత్రం నిర్మాణ పనులకు టెండర్



పూర్తి చేశామని అన్నారు.శృంగేరి పీఠాధిపతుల అనుమతి, ఆశీర్వాదం తీసుకొని ఆలయ అభివృద్ధి పనులు చేపడుతామని అన్నారు. రాబోయే నెలలో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా స్వామివారికి జరిగే పూజలకు ఎక్కడా ఆటంకం కలుగదని, ఆగమశాస్త్రం ప్రకారం పూజలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. స్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల ఇబ్బందులను తొలగించేందుకు,భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.శృంగేరి పీఠం అనుమతులు తీసుకున్న తర్వాత ఆలయ అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి జూన్ నెలలో ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని ఆది శ్రీనివాస్ వెల్లడించారు.

### - రాజన్న భక్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు...

ఈ సందర్భంగా భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనం కల్పించే స్థలాలను పరిశీలించారు.ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం, అభిషేకం మండపం,కోడె కట్టుట,క్యూ లైన్ తదితర ఆర్జిత సేవల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థపతి వల్లినాయగం,ఆర్కిటెక్ సత్యనారాయణ,ఆలయ ఈఓ వినోద్ రెడ్డి,ఈఈ రాజేశ్,డీఈ రఘు నందన్,ఆర్ అండ్ బీ సీఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బీ సీఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి,ఆర్ అండ్ బీ ఎస్ఈ బీ లక్ష్మణ్, జిల్లా ఈఈ వెంకట రమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ,ఉప ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ,శరత్ శర్మ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం...

### - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని ( ప్రశ్న న్యూస్) రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో మంథని మండలం ఎక్లాస్ పూర్, గంగాపురిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించగా, ఖానాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, శ్రీపాదకాలనీలో డైరెక్టర్ దాసరి లక్ష్మీ, అంగులూర్ కేంద్రాన్ని డైరెక్టర్ లెక్కల కిషన్ రెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. సన్నచిన్నకారు రైతులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతుభరోసా, సన్న వడ్లకు రూ.500బోనస్ అందిస్తుందని అన్నారు.అంతేగాకుండా బడుగు, బలహీన వర్గాల ప్రజలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందరు సమన్వయంతో పనిచేసి ధాన్యాన్ని తూకం వేయించి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అలాగే వెనువెంటనే ట్యాబ్ లో ధాన్యం వివరాలు నమోదు చేసి రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. గత సీజన్ లో మాదిరిగానే ఈ సీజన్ లో కూడా సన్న వడ్లకు బోనస్ చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో క్వింటాల్ కు 2 నుంచి 4కిలోల తరుగు తీసేవారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క గింజ కటింగ్ లేకుండా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్, అధికార యంత్రాగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు.అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, ఆకుల రాజబాబు, కొత్త శ్రీనివాస్, దేవళ్ళ విజయ్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, మూల పురుషోత్తం రెడ్డి, అజీంఖాన్, కుడుదుల వెంకన్న, గుండా పాపారావు, ఆకుల శ్రీనివాస్, బూడిది శంకర్, ఊట్ల అనిల్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, ఆర్ల



నారాయణ, దొరగొర్ల శ్రీనివాస్, సేమంతుల ఓదెలు, బాస అశోక్, పుట్ట శంకరయ్య, పెంటరి రాజు, ఎరుకల రమేష్, నామని సుగుణ, లైసెట్టి రాజు, ఎరుకల ప్రవీణ్, సాదుల శ్రీకాంత్, కొట్టె రమేష్, సహకార శాఖ మానిటరింగ్ అధికారి పి. సురేందర్ రెడ్డి, సంఘ

కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో భూ సమస్యలకు పరిష్కారం

- ధరణి వల్ల రెవెన్యూ శాఖలో చిక్కులు
- పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి నాంది
- నేను కూడా భూభారతిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటా
- జడ్చర్ల భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- హాజరైన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, భూమి సునీల్




జడ్చర్ల(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న భూభారతి పోర్టల్ ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం జడ్చర్ల కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజాపాలనలో ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయనే దానికి భూభారతి ముఖ్య ఉదాహరణ అని వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ పరిపాలనలో ధరణి పోర్టల్ ద్వారా రెవెన్యూ శాఖలో అనేక చిక్కులు ఏర్పడ్డాయని విమర్శించారు. అధికారులు భూ సమస్యలను పరిష్కరించడంలో ధరణి పోర్టల్ ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి రెవెన్యూ శాఖకు ప్రజలకు మధ్య సంబంధాలు లేకుండా చేశారని తెలిపారు. ప్రతిరోజు హైదరాబాద్ లోని నా నివాసానికి ఎంతోమంది భూ సమస్యలపై వస్తుంటారని అనిరుధ్ రెడ్డి గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన భూ ఫిర్యాదులన్నిటిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కి పంపించి వాటిని పరిశీలన చేయాలని కోరానని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉన్న మా యొక్క భూ సమస్యలే పరిష్కారం కావడం లేదనీ, పేద ప్రజల భూ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఆయన వివరించారు.నేను కూడా భూభారతిలో నా యొక్క భూ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటానని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. భూభారతిపై నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అధికారులతో కలిసి వెళ్లి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## రజతోత్సవ సభ రాష్ట్రానికి వెలుగునిస్తుంది...

- గొప్ప ఆశయం కోసం ఆవిర్భవించిన భీఆర్ఎస్
- సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించిన ఏకైక పార్టీ
- 27న గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి
- కెసిఆర్ సభకు భారీగా తరలి రావాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని ( ప్రశ్న న్యూస్) ఈనెల 27న వరంగల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే భీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ రాష్ట్రానికి వెలుగునిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ధీమ వ్యక్తం చేశారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ముత్తారం రామగిరి కమాన్పూర్ మంథని మండలాల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి , అనంతరం రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీఆర్ఎస్ పార్టీ ఒక గొప్ప ఆశయం కోసం ఆవిర్భవించి ఆ ఆశయాన్ని సాధించిన ఏకైక పార్టీ అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రస్తుతం 25 సంవత్సరం లో విజయవంతంగా అడుగు పెడుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ గారి పిలుపు మేరకు ఎప్రిల్ 27 న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు,మంథని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో భీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ జెండా ను ఆవిష్కరించాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని.. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు, కేసీఆర్ గారి స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారన్నారు, ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు, ఈనెల 27న వరంగల్ లో జరగనున్న భీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలన్నారు..

# గుట్టుగా సాగుతున్న గుట్కా దందా

## - నిద్రమత్తులో తూగుతున్న పర్యవేక్షణ

- సరిహద్దు రాష్ట్రాల నుంచి జిల్లాలకు తరలింపు
- గుట్టు చప్పుడు కాకుండా దుకాణాలు, పాన్‌షాపుల్లో విక్రయాలు
- కోట్లలో సాగుతున్న గుట్కా వ్యాపారం
- నగర, పట్టణ కేంద్రాల్లో భారీగా నిల్వలు
- గతంలో దాడులు చేసిన ఆగని దందా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో నిషేధిత గుట్కా విక్రయాలకు అడ్డుకట్ట పడటం లేదు. చట్టాల్లోని లొసుగులు, ఇంటి దొంగల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా యథేచ్ఛగా గుట్కా దందా కొనసాగిస్తున్నారు. హత్యా కేసులను సైతం గంటల వ్యవధిలోనే చేధించగల సత్తా ఉన్నా మన పోలీసులు విచ్చలవిడిగా బస్తాల కొద్దీ గుట్కా ప్యాకెట్లు రాష్ట్రంలోకి వస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో జవాబు లేని ప్రశ్నాగా మారింది. పొరుగు రాష్ట్రలైన కర్ణాటక, మహారాష్ట్రల నుంచి పెద్ద మొత్తంలో గుట్కా సంచులను రాష్ట్రంలోని పలు జిల్లాలకు తరలిస్తున్నప్పటికీ పోలీసులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు సర్వత్రా వెలువడుతున్నాయి. గతంలో ప్రభుత్వ ఆదేశాలతో గుట్కాపై ఉరుకులు పరుగులతో పోలీసులు దాడులతో దళారీల వెన్నులో వణుకు పుట్టించగా ప్రస్తుతం పోలీసుల తనిఖీలు నామమాత్రంగా మారడంతో గుట్కా ముఠా యథేచ్ఛగా దందా సాగిస్తున్నట్లు సమాచారం.



### సరిహద్దు రాష్ట్రాల నుంచి జిల్లాకు తరలింపు

తెలంగాణలోగుట్కాపై నిషేధం ఉంది. పక్క రాష్ట్రాలైనా మహారాష్ట్ర, కర్ణాటకల్లో గుట్కా విక్రయాలు కొనసాగుతుండగా ఈ రెండు రాష్ట్రాలకు సరిహద్దులుగా ఉన్న తెలంగాణ జిల్లాలకు దళారీముఠాలు గుట్కాను యథేచ్ఛగా తరలిస్తున్నారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో గుట్కా స్థావరాలను ఏర్పాటు చేసుకొని అక్కడి నుంచి అక్రమ మార్గాలలో పోలీసుల కంట పడకుండా రాష్ట్రంలోని పలు జిల్లాకు తరలిస్తున్నట్లు సమాచారం. నగరం, పట్టణం గ్రామాలనే తేడా లేకుండా అన్ని పాన్‌షాపుల్లో, దుకాణాల్లో గుట్కాలను విరివిగా విక్రయిస్తున్నారు.

### కోట్లలో గుట్కా దందా

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గుట్కాదందా కోట్లల్లో కొనసాగుతున్నట్లు సమాచారం. మహారాష్ట్ర, కర్ణాటక నుండి అక్రమ మార్గాలలో రహస్యంగా ధ్విచక్రవాహణలు. బస్సులు. ఇతర రవాణ వాహణాలలో ఎవరికి అనుమానం రాకుండా గుట్కా దళారీలు పోలీసుల కళ్లు కప్పి హెూల్‌సేల్‌గా దుకాణాలకు గుట్క సరఫరా చేస్తున్నారని తెలిసింది. అప్పుడప్పుడు పోలీసులు నామమాత్రపు దాడులు చేస్తున్నా దందా మాత్రం ఆగడం లేదు. రాష్ట్రంలో నెలకు 10-15 కోట్ల విలువైన గుట్కా విక్రయాలు జరుగుతున్నాయని సమాచారం. ప్రస్తుతం గుట్కాపై పోలీసుల తనిఖీలు లేకపోవడంతో పాన్‌షాపుల్లో, దుకాణాల్లో బహిరంగంగానే విక్రయిస్తున్నారు. ఈ గుట్కా దందాలో సగానికి పైగానే లాభలు ఉడడంతో వ్యాపారులు సైతం గుట్కా దందావైపు మొగ్గుచూపుతున్నారు. ఈ దందాలో పెద్ద మొత్తంలోనే ఆదాయం ఉండటంతో పోలీసులకు పట్టుబడి కేసులు నమోదైనను బెయిల్ పొంది మళ్ళీ అదే దందాను కొనసాగిస్తుండడం గమనార్హం.



### నామమాత్రంగా పోలీసుల తనిఖీలు

గుట్కా, తంబాకు, ఫాన్ మాసాల వంటి మత్తు పదార్థల ప్యాకెట్ల విక్రయాలను గతంలోనే ప్రభుత్వం నిషేధించింది. దీంతోరాష్ట్రంలో గుట్కా విక్రయాలు జరుగకుండా చూడాలని ప్రభుత్వం పోలీసుశాఖకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేయగా మొదట్లో పోలీసులు హడావిడి చేస్తు గుట్కా గోదాంలపై, దుకాణాలపై, పాన్‌షాపులపై వరుసగా దాడులు చేస్తు భారీ మొత్తంలోనే గుట్కాను స్వాధీనం చేసుకున్నారు. గుట్కా దందా కొనసాగించే ముఠాపై పోలీసుశాఖ నామమాత్రపు కేసులు నమోదు చేయడంతో ముఠా సభ్యులు బెయిల్‌పై వచ్చి తిరిగి అదే దందాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో గుట్కాపై పోలీసుల దాడులు పూర్తిగా కనుమరుగై పోవడంతో గుట్కా దళారీ ముఠా సభ్యులు సరిహద్దు ప్రాంతాల నుంచి పెద్ద మొత్తంలో గుట్కా సరఫరా చేస్తు పొరుగు జిల్లాలకు భారీగానే తరలిస్తోంది. అయినప్పటికీ పోలీసుల తనిఖీల జాడేలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వెంటనే ప్రభుత్వ స్పందించి ఎన్నో అనారోగ్య సమస్యలకు మూలమైన గుట్కా వ్యాపారాలపై ఉక్కుపాధ మోపి గుట్కా దళారీలపై కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుచున్నారు.

# టోక్యో మెట్రోను సందర్శించిన సీఎం రేవంత్

## - తొమ్మిది లైన్ల మెట్రో పరిశీలన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టోక్యో మెట్రోను సందర్శించారు. టోక్యో మెట్రోను తొమ్మిది లైన్లతో అత్యాధునికంగా నిర్మించారు. దాని కార్యాచరణ, సాంకేతిక వినియోగాన్ని తెలంగాణ బృందం పరిశీలించింది. ప్రయాణికులకు అందిస్తున్న అత్యంత సౌకర్యవంతమైన సేవలను పరిశీలించింది.

### - సోనీ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనీ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలిసి చర్చలు జరిపారు. హైదరాబాదులో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. యానిమేషన్, వీఎఫ్ఎక్స్, గేమింగ్ రంగాల్లో అనుకూలతలను వివరించారు. ఆ తర్వాత జపాన్ కంపెనీ మారుబెనీ ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రితో భేటీ అయింది. ఫ్యూచర్ సిటీపై చర్చించారు. ఇందులో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మారుబెనీ సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు అధికారులు సంతకాలు చేశారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొదటి ప్రాజెక్టు ఇదేనని, ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 వేల ఉద్యోగాలు వస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు.జపాన్ ఇంటర్నేషనల్ కోపరేషన్ ఏజెన్సీ (జైకా) ప్రతినిధులతోనూ సమావేశమైన ముఖ్యమంత్రి, తెలంగాణలో అభివృద్ధి పనులకు నిధుల సమీకరణపై చర్చించారు. మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనానికి ఆర్థిక సాయం కోరారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ అభివృద్ధికి కూడా ఆర్థిక సాయం కోరారు.

# కవిత ఘరానా రౌడీ కాబట్టే ఢిల్లీకి వెళ్లి లిక్కర్ వ్యాపారం చేశారు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఘరానా రౌడీ అని, అందుకే ఢిల్లీకి వెళ్లి మద్యం వ్యాపారం చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. తన తండ్రి కేసీఆర్ మంచివాడని, కానీ తాను అలా కాదని, రౌడీనంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కవిత, బీఆర్ఎస్ నేతలు ఎన్నో సందర్భాలలో అహంకార ధోరణిని ప్రదర్శించారని అన్నారు. తాను రౌడీని అంటూ కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలను చూశానని, కానీ ఆమె ఘరానా రౌడీ అనే విషయం ఈ రాష్ట్ర మహిళలందరికీ తెలుసని అన్నారు. ఆమె రౌడీ కాకపోతే లిక్కర్ దందా ఎలా చేస్తుందని ప్రశ్నించారు. అయినా మీ బీఆర్ఎస్ పార్టీలో రౌడీలకు తక్కువేమీ లేదని కవితను ఉద్దేశించి అన్నారు. 60 నుంచి 70 శాతం మంది రౌడీలు ఆ పార్టీలో ఉన్నారని అన్నారు.

# బిల్లు ప్రభుత్వానికి త్రిల్లు సార్ కి

- ఇరిగేషన్ ఆఫీసా లేక చార్జింగ్ స్టేషనా.?
- ప్రభుత్వ కార్యాలయాలు కాస్త చార్జింగ్ స్టేషన్ లా మారిపోతున్నాయా.?
- ప్రభుత్వ కార్యాలయాలను చార్జింగ్ స్టేషన్లుగా మార్చేసిన ఇరిగేషన్ అధికారులు
- దర్జాగా విద్యుత్ చౌర్యం చేస్తూ దొరికిపోయిన షాద్ నగర్ నీటిపారుదల శాఖ అధికారి
- షాద్ నగర్ పట్టణంలో ఇరిగేషన్ అధికారుల రూటే సపరేటు



**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని నీటి పారుదల శాఖ కార్యాలయంను ఈవీ కారులకు చార్జింగ్ స్టేషన్ అడ్డాగా తయారు చేశారు. అధికారులు దర్జాగా కార్లలో ఇంటి నుండి బయలుదేరి వచ్చి ఎంచక్కా ఆఫీస్ కార్యాలయంలో విద్యుత్ చౌర్యం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో విద్యుత్ కార్ల వాడకం అధికమైన నేపథ్యంలో ఇంటి దగ్గర చార్జింగ్ పెడితే వందలు దాటి వేలల్లో బిల్లు తడిచి మోపడౌతుందన్న కారణంతో చూసేవారెవరు అడిగే వారెవరు అనే ధీమాతో ఎంచక్కా కార్యాలయంలోనే చార్జింగ్ స్టేషన్ గా ఏర్పాటు చేసుకున్నారు. పేదవారికి 200 యూనిట్లు దాటిందంటే చాలు దాదాపు 1500 రూపాయల తగ్గకుండా బిల్లులు వేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు మరి ఇలా విద్యుత్తు చౌర్యం చేస్తున్న అధికార కార్యాలయాలపై ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దర్జాగా విద్యుత్ చౌర్యం చేస్తున్న ఇరిగేషన్ అధికారులపై విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు .



చార్జింగ్ స్టేషన్ అడ్డాగా మారిన నీటిపారుదల శాఖ అధికారులను ప్రశ్నించేదెవరు చర్యలు తీసుకునేది ఎవరో వేచి చూడాల్సిందే.

# హైదరాబాద్ వెరీ కాస్ట్లీ

## - రూ. 31,000 లేనిదే జీవితం సాగదు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రాథమిక విద్య పూర్తి అయిన తర్వాత ఉన్నత విద్యా కోసం చాలామంది విద్యార్థులు పట్టణాలకు లేదా నగరాలకు వెళుతూ ఉంటారు. పట్టణాల్లో చదువు పూర్తి చేసుకున్న వారు ఉపాధి కోసం నగరాలకు వెళుతూ ఉంటారు. తెలంగాణలో ఏ మూలనో ఉన్న వారు సైతం హైదరాబాదులో జీవించాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు. ఎందుకంటే హైదరాబాదులో ఏదో ఒక పని చేసుకుంటూ ఉపాధి పొందవచ్చని అలాగే డబ్బు బాగా సంపాదించవచ్చని అనుకుంటారు. అయితే ప్రస్తుత కాలంలో జీతాలతో పాటు ఖర్చులు కూడా బాగానే పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటి అద్దె విషయంలో తడిసి మోపెడ అవుతుందని ఇక్కడకి వలస వచ్చిన వారు చెబుతున్నారు. వచ్చే జీవితంలో సగం వరకు ఇంటి అద్దె చెల్లించడానికి సరిపోతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం అద్దె రేట్లు హైదరాబాదులో ఎలా ఉన్నాయో వివరాల్లోకి వెళ్తే.. ఇటీవల ప్లాట్ ఫామ్ ఓ సర్వే నిర్వహించింది. హైదరాబాదులో లివింగ్ కాస్ట్ ఎలా ఉంది? అనే దానిపై రీసెర్చ్ చేసి వివరాలను బయటపెట్టింది. ఈ పరిశోధనలో భాగంగా మొత్తం దేశవ్యాప్తంగా 10 ప్రధాన నగరాలను ఎంచుకుంది. ఇందులో ముంబై రూము 35, 887 తో మొదటి స్థానంలో ఉండగా జైపూర్ 27,813 తో చివరి స్థానంలో నిలిచింది. హైదరాబాదు ఆరవ స్థానంలో నిలిచింది. హైదరాబాదులో జీవించాలంటే నెలకు కనీసం 30 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇందులో ప్రధానంగా అద్దె ఇంటికి రూ.8, 000 చెల్లించాల్సిందే. ఇది కూడా సింగిల్ రూమ్ మాత్రమే. కాస్త ఫ్లెక్సిబుల్ రూమ్ కావాలంటే కనీసం రూపం 15 వేల వరకు అవుతుంది. ఇక కిరాణా ఖర్చులు, రవాణా ఖర్చులు, నిత్యవసరాలు, అదనపు ఖర్చులు కలిపి మొత్తం 31,000 అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇక పిల్లల స్కూల్ ఫీజులు తోపాటు వైద్య ఖర్చులు అదనంగా భరించాల్సి వస్తుంది. ప్రస్తుతం సామాన్యులు వీటితోనే సతమతమవుతున్నారు. సినిమా లేదా ఇతర వ్యసనాలు ఉంటే మాత్రం ఈ ఖర్చుల్లో కొన్ని మాయం అవుతుంటాయి. ఎందుకంటే ఫ్యామిలీతో కలిసి సినిమాకు వెళ్లాలంటే కనీసం రూ.1500 వరకు అవుతుంది. సామాన్యులు నెలకు ఒక్కసారి సినిమాకు వెళ్లిన కనీసం రూ.2,000 వరకు చెల్లించాల్సిందే. ఇక పార్కులు లేదా ఫంక్షన్ల లాంటి కార్యక్రమాలకు మరింత ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అయితే కొందరు వచ్చిన ఆదాయం సరిపోకపోవడంతో అదనంగా అప్పులు చేయాల్సి వస్తుంది. ఇలా బ్యాంకు నుంచి కూడా రుణాలు తీసుకొని జీవితాన్ని గడుపుతున్నారు. అయితే మిగతా ప్రదేశాల్లో కంటే హైదరాబాదులో అన్ని ధరలు పెరిగిపోయాయి. దీంతో సగటు మానవుడు ఇక్కడ జీవించాలంటే కనీసం రూ. 50వేల ఆదాయం వస్తూ ఉండాలి. కానీ చాలామందికి ఆ పరిస్థితి లేదు. ఒకవేళ అంత జీతం వచ్చినా అదనపు అనారోగ్యాలు వచ్చే అవకాశాలు ఉంటున్నాయి. అయితే ఖర్చులను తగ్గించుకొని ప్రయత్నం చేస్తేనే ఆదాయం సరిపోయే అవకాశం ఉంటుందని కొందరు నిపుణులు తెలుపుతున్నారు.



# మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి

## - బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూస్తున్నారని, రేషన్ అందించేందుకు, రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్ లో గురువారం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్ తో సమావేశం జరిగింది.గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా 1,674 కోట్ల రూపాయల బకాయిలను వదిలి వెళ్ళిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడం జరిగిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందని చెప్పారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17 వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపారన్నారు. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు.

ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగిందని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్ వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామని, కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588